శ్రీ

# చింతామణి.

ఇది మాసమున కొకసారి ప్రకటింపఁబడును.

| సంపుటము ౧. | చెన్నపురి: విళంబి సంవత్సర శ్రావణ మాసము. | సంచిక 2. |
|---|---|---|

## ఆవిరియంత్రనిరూపణము.

మనుష్యనిర్మితమగు ఈయావిరియంత్రము సామాన్యముగా భగవన్నిర్మితమగు మనుష్య యంత్రమును బోలియుండును. దీనిని యంత్రసముదాయమనియు శక్తియనియు ద్వివిధముగా భాగింపవచ్చును. మనుష్యదేహమున కన్నపానములవలన శక్తిగలుగుచున్నటులే యావిరియంత్రమునకును బొగ్గుజలములవల్లనే శక్తికలుగుచుండును. మానవదేహ యంత్రములు ఎముకలు, కీళ్లు, నరములు, మొదలగువానితోఁ జేయఁబడినటులే యావిరియంత్రములును కమ్ములు, చీలలు, తీగెలు మున్నగువానితోఁ గూర్పఁబడియున్నవి. వివిధకర్మలకుపచరించునటుల మనమిదివరకు కోట్లకొలది యంత్రముల నేర్పరచుకొనియున్నను నపరిమితమేధావియగు ఈశ్వర నిర్మితమయిన మానవదేహమును బోలు సంపూర్ణయంత్రము నిదివఱకెవ్వరును నిర్మించియుండలేదు. ఇప్పుడు నిర్మింపఁజాలము; ఇఁకముందేరుగాని నిర్మింపఁగలిగియుందురనియుఁ దోఁచదు. శరీరయంత్రమును నిర్మించునంతటి యసాధ్యమయినది కాకపోయినను ఆవిరియంత్రమును నిర్మించుటకూడఁ గొంతవఱకు కష్టసాధ్యమయినదే యని చెప్పక వీలులేదు. ఇందుకు ఉష్ణముయొక్క ధర్మములును వస్తుగుణశాస్త్రమును (Physics) యంత్రసామగ్రులను తయారుచేయువిధమును వాని నమర్చురీతియు ఖనిజములయొక్క బలము మున్నగు పెక్కువిషయములను తెలిసికొనవలసియుండుటచే స్వాభావికముగా నీవిద్య కఠినమయినదిగనేయుండును.


"ఆవిరియంత్రము"ను సాంకేతిక నామమువల్లనే మనయీయంత్రమునకు మూలాధారమయినశక్తి యావిరిమూలమున కలుగుచున్నదని స్పష్టపడుచున్నది. అట్టి యావిరి బొగ్గుజలములవలన పుట్టుచున్నదనికూడ నిదివఱకే సూచింపఁబడియున్నది. కావున

బొగ్గుజలములవలన ఆవిరికలుగుచుండురీతియు అట్టియావిరి కొంతపనిని చేయఁగలిగి యుండు విషయమును ప్రథమమున సులభమయిన మార్గమున వివరించుచుఁదదుపరి వర్తమానకాలమున పనిచేయుచుండెడు నిజమయిన యావిరియంత్రమునుగూర్చి చెప్పిన చదువరులకు సుబోధకముగా నుండుననియెంచి యీప్రకారము వ్రాయఁబూనుకొంటిని.

మనమొకపాత్రలో నీళ్ళుపోసి పొయ్యిమీఁదను బాగుగా మరుగనిచ్చినయెడల అందుండు జలమంతయు ధూమరూపమునఁ బైకెగసిపోయి కొంతసేపటికా పాత్రవట్టిదై పోవును. వర్షముకురిసి యాగిపోయిన వెనుకను రాత్రిభాగమున దట్టముగా మంచుపడినప్పుడును ఆతఁడి సూర్యకిరణములు దగులుటతోడనే యారిపోయి ధూమరూపము పైకెగసిపోవుటయు మనమనేకపర్యాయములు చూచుచున్నాము. ఇందుకు కారణవ జలమునకు ఉష్ణముతగులుటవలననని మనము సులభముగా తెలిసికొనుచున్నాము. కావుఁ నీటికి వేడిమితగులుటవలన ఆనీరు ఆవిరిగా మారునని సులభముగా తెలిసికొనవచ్చును.

ఇఁక ఆవిరికి బలముగలదను విషయమును సర్ జేమ్సు వాట్ ఆవిరిబలమును కనిపెట్టిన విధముననే తెలిసికొనవచ్చును. దీనికింకను మఱియొక యుదాహరణము ఈక్రింద కనుపరచఁబడును.

1 వ పటమునఁ జూపఁబడినరీతిని ఒకవైపున మాత్రమే తెరవఁబడియుండు నొక గుండ్రని పొడవుపాటి కూజానుతీసికొని యందులో కొన్ని యంగుళములవరకు అనఁగా 'నీ' గుర్తుగాఁ జూపఁబడిన స్థానమున నీళ్ళనుబోసి యాపయిని కూజాయొక్క లోభాగమున పూర్ణముగా నాక్రమించుకొనఁగలిగిన 'మ' గుర్తుగల యొక ప్రాథమికమండలము (Piston) నమర్చి దానిని పొయ్యిమీఁదనుంచి, క్రిందమంటఁబెట్టినయెడల అందులోని నీరు మరుగుట కారంభించును. ఇట్లు కొంత సేపు మరుగువరకు నీటిపైనుండి యావిరి బయలువెడలి తాను వెలుపలకు తప్పించుకొనిపోవుటకుఁ గాని అందు నిలిచియుండుటకుఁగాని వేరుమార్గముగానక ప్రాథమిక మండలమును పైకెత్తి తానుండుటకు కొంతస్థలమును జేసికొనును. ఇట్లాయుదకమునుండి యావిరిబయలువెడలినకొలదిని క్రమక్రమముగాఁ బ్రాథమిక మండలమును బైకెత్తుచు క్రొత్తయావిరికి స్థలము చేయుచుండును. ఇందువలన నీరు చల్లగానుండునప్పు డాక్రమించుకొనెడి స్థలమునకన్న చక్కగా మరిగినపు డెక్కువస్థలము నాక్రమించుకొనుననియు నంతకన్న ఆనీరంతయు నాయావిరి క్రింద మారినప్పుడు విస్తారస్థలము నాక్రమించుకొనునని యుఁబ్రతివారును సులభముగా గ్రహియింపకపోరు.




1 వ బింబము.

ఆప్రకారము మనము నీటిని మరుగఁబెట్టినకొలఁదిని ఆవిరి యంతకంతకు వృద్ధి
యగుచు దానిలోనుండెడు నీరంతయు నిశ్శేషముగ మరిగిపోవువరకును ప్రాథమిక
...ను క్రమక్రమముగా పైకెత్తుచునే యుండును. ఇందలి ప్రాథమిక మండ
...తస్సిద్ధముగా కొంత బరువును గలిగియుండుట నిర్వివాదాంశమే! అట్టికొంత
...ు గలిగియున్నయొక వస్తువును కొన్ని యంగుళముల లేక కొన్ని యడుగుల
...నకు ఎత్తఁగలిగియుండుటచే నావిరి కొంతపని చేయఁగలిగియుండునని స్థిరపరచ
...ను. ఇంతియేగాక యీప్రాథమిక మండలముపైని కొంత బరువునుగూడనుంచి
ఆనీటినుండి బయలుదేరెడి యావిరి యీరెంటినిగూడ కొంతవరకుఁ బైకెత్తఁగలిగి
...ండునుకాని యీతడవ జలము మరుగుటలోఁ గొంతయాలస్యమగుటయేగాక యీ
...ఘుతో కూడుకొనిన ప్రాథమిక మండలమును బూర్వము వట్టిదానినెత్తినంతమీదికి
... మెత్తఁజాలకుండును. అయినను ఈరెండుసారులు చేయఁబడిన పనిమాత్రము
...నముగనే యుండును. ఇందలి పూర్వపరిశోధనయందు బరువు తక్కువగను
...ఁబడినదూర మెక్కువగను నున్నది. కడపటి పరిశోధనయందు తద్విరుద్ధముగా
...వెక్కువగను ఎత్తఁబడిన దూరము తక్కువగను నున్నవి. కావున నిందలిదూరమును
...వుతో వెచ్చించి చూచునపుడు ఈరెండు శోధనలయందును జేయఁబడిన పని
...త్రము సమానముగనే యుండును.

ఇప్పుడుకూడా, ప్రాథమిక మండలము, నిప్పు, నీరు, అను నీనాలుగువస్తువులే
...న కుష్ణమును గలుగఁజేసిన యెడల కొంతపనిని చేయింపవచ్చుననియెడి యావిరి
...త్రప్రయోజనమును గొంతవరకు తెలుపుచున్నది. ఐనను నీవిధమగు శోధన
...త్రము కొంతబరువును దిన్ననిమార్గమున నొక మిద్దె లేక మేడపైకి ఎక్కించుటకు
... మె యుపయోగపడునుగాని తదితరములగు నేపనులకును నీయంత్ర ముపచరిం
... మనము కొన్నివస్తువుల నొకమేడమీది కెక్కించ తలఁచుకొనినప్పు డందొక
... నీయంత్రమందలి ప్రాథమిక మండలముపైనుంచి లోని జలమున కుష్ణసంధానము
...గఁ జేయవలసియుండును. అప్పుడందలి నీరంతయు ఆవిరిగామారి ప్రాథమికమండల
... బరువుతోఁగూడ మేడ పైభాగమువరకు నెత్తుటచే మన మావస్తువును మేడ
...ద దించుకొనవచ్చును. కాని తిరిగి యట్టివస్తువులనె మరికొన్నిటిని మేడమీఁదికి
...వలసియున్న యెడల మన మాప్రాథమిక మండలమును గ్రిందికి దించుకొన వలసి
...ండును. ఇందుకుఁగాను ప్రొయ్యిలోని నిప్పంతయు తీసివేసి కూజాచుట్టును జల్లని
...ను జేర్చి యీశీతలోదక స్పర్శవలన లోనియావిరిని ఘనీభవింపఁజేసి నీటిక్రిందమార్చ
సియుండును. ఇప్పుడు తిరిగి రెండవవస్తువును మేడమీది కెక్కించ నెంచిన యెడల

కూజాచుట్టును నుండు చన్నీళ్ళను దీసివేసి పూర్వపురీతినే క్రింద వేడిచూపి కూజా లోని నీటినంతను ఆవిరిక్రింద మార్చవలసియుండును. ఇట్లు మన మెన్నిమారులు బరువు నెత్తించ తలంచుకొనిన నన్నిసారులు నీటి నావిరిక్రిందను ఆవిరిని నీ మార్చుచు లేనిపోని యనావశ్యకపుతంతు నెంతో జరుపవలసి యుండును. లన మనము కొంత ప్రయాసమునకు లోనై యపరిమితమైన పుల్లలను కాల్చుచున్న యుష్ణమునంతను చన్నీళ్ళక్రింద నిరుపయోగముగ వినియోగపర్చవలసి వచ్చుచుం చే నీఫక్కీయెంతయు నాయాసప్రదముగను వ్యయమూలముగను నెంచ వచ్చినది. దీనినే మనము తగు సదుపాయముల నేర్పరచుకొని యుపయోగ పఽ యెడల నింతకన్న పెక్కుమడుంగు లెక్కువపనిని జేయించుకొనవచ్చును. ఇం గాను నీయంత్ర మొకతడవ బరువును మేడపయికి తీసికొనిపోయినపిమ్మట ఆప్రాథ మండలమును తిరిగి క్రిందకు తీసికొనివచ్చుటకు నిప్పంతయు తీసివేసి చుట్టును ళ్ళను జేర్చుటకు బదులు కూజాలోని యావిరినంతను బహిర్వాయువునకు విడిచి ప్రాథమిక మండలమును గ్రిందికిం దెచ్చుకొనితిరిగి యందులోనీళ్ళు పోసి వేడిచేం వలన బరువును పైకెక్కించుకొనుచుండిన పూర్వపు రీతికన్నం గొంత సులు నుండును. అయినను వర్తమానకాలమున పనిచేయుచున్న యావిరియంత్రములింత సులభమయిన మార్గముననె పనిచేయుచున్నవి. నేటికి నూటయేబది వత్సరములన క్రమముగా నభివృద్ధిగాంచుచున్న యీయావిరియంత్ర మిప్పటికిని దినమునకు మూడుమార్పులను జెందుచు దినదిన ప్రవర్ధమానమై వృద్ధిగాంచుచునె యున్నది.

# Science Paper Series No. 12.

## CLIMATOLOGY.

## శీతోష్ణస్థితులు.

పూర్వకాలమునుండియు రాంబోవు శీతోష్ణాది వాయుస్థితులను గూర్చి ముం దెలిసికొను విషయములు జనులు ప్రయత్నించుచునే యున్నవారు. క్రీస్తుపుట్టు పూర్వము సాధారణముగ ఆకాశమునందగుపడునట్టియు, ఇంకను ఇతరచిహ్నా పట్టియు కాలమానస్థితిని జనులూహించెడివారలు. ఇట్టి చిహ్నములలోం గొన్నిటిని వ (Virgil) అను కవీశ్వరుండు జార్జిక్సు (Georgics) అను తాను రచియించిన రె

కావ్యమున వ్రాసియుండెను. చంద్రుని యాకృతి మొదలగు చిహ్నములనుబట్టి గూడ స్థితిగతులను తెలిసికొనియెడివారు.

విద్యాగంధము లేకుండిన జనులిప్పటికిని అట్టిచిహ్నలమూలముననే కాలమానస్థితిని గనిపెట్టుచున్నారు. ప్రకృతిశాస్త్రజ్ఞానమెక్కుంతైన గలవారు బెరామీటరు (Barometer) అను యంత్రము నిందునిమిత్త ముపయోగించుచుందురు. ఈయంత్రనిర్మాణమునుగూర్చి ఇదివరలో కొంతవరకు వివరముగ ముచ్చటించితిమి. ఎప్పుడుగాని ఈయంత్రమందలి పాదరస మాకస్మికముగఁ బైకిలేచినను లేక క్రిందుగ క్రుంగినను విపరీతములైన వాయుచలనములు గలుగునని యూహింపవచ్చును. ఈయంత్రము క్రమముగ గమనించినచో భయోత్పాతము లేవియుఁ గలుగవనికూడఁ దెలసికొనఁగలము.

## CLIMATE.

ఏదైన నొకభూభాగపు శీతోష్ణస్థితి యనేకవిషయముల ననుసరించి మారుచుండును. సూర్యకిరణము లాభూభాగముపై నిడుపుగ ప్రసరించుచున్నవో లేవో, ఆభూభాగ మెత్తైయున్నదో లేక పల్లముగానున్నదో, పర్వతపంక్తులు సమీపమున నున్నవో లేవో, ఈయంశములన్నియు స్పష్టముగ మనమాలోచింపవలసి యుండును. ఇంతియగాక ఆభూమి ఇసుకనేలగా నున్నదో లేక కంకరనేలగానున్నదో, సాధారణముగ వర్షముకురియు భాగముగానున్నదో లేదో, ఇట్టిభూభాగము సముద్రసమీపమున నున్నదోలేదో, ఈయంశము లన్నియు ముఖ్యముగ పరిశీలించినంగాని శీతోష్ణాదిస్థితినిగూర్చి తెలిసికొనుట కష్టముగనుండును. ఆభూభాగము సూర్యస్థానమునకెట్లుగానున్నదో పరిశీలించవలయును. ఇంకను నాప్రదేశ మందుండు ఉష్ణోద్రేకమెట్లుండునో థరమామీటరు (Thcrmometer) అను యంత్రముచే కనుగొనవలెను. ఆభాగమునందు తేమ యెక్కువగా నున్నది లేనిది సాధారణముగా పొడిగానుండు స్వభావముగలిగినది లేనిదికూడ గ్రహింపవలయును. సాధారణముగ పచ్చికమొదలగునవి యాప్రదేశమునందున్నదిలేనిది కూడఁ దెలిసికొనవలయును. ఈపైనిచెప్పఁబడిన యంశములఁ గనుపట్టినవెనుక శీతోష్ణాది వాయుస్థితులు సులభముగ తేటపడును.

సూర్యకిరణములు నిడుపుగ ప్రసరించినపుడవి మార్పులను జెందక భూమిని జేరుచున్నవి. అందువలన నట్టి ప్రదేశమున నుష్ణమధికముగ నుండును. కనుకనే నిరక్షరేఖకు(Equator) సమీపమున నుండు దేశము లత్యుష్ణములుగ నుండును. ఇంతియగాక ఉదయాస్తమయ సమయములందు సూర్యకిరణములు నిలువుగ (Vertically)

ప్రసరింపఁజాలవు. అందుచే నాకాలములం దుష్ణమంతగానుండుటలేదు. థర్మామెటర్ (Thermometer)అను యంత్రమును స్వేచ్ఛగా నన్నిచోట్ల తగుకాలమువరకు నుపయోగించి ఆయాస్థలములయందుల ఉష్ణస్థితిని స్పష్టముగ గనిపెట్టియున్నవారు. ఈయుష్ణసంబంధములైన భేదములను తెలియఁజేయుటకు భూమండలమందలి దేశములయొక్క ఉష్ణపటములను (Temperature-charts) అతిప్రయాసపడి ప్రకటించియున్నారు. ఈపటములలోని గీతలను బట్టియు, అంకెలనుబట్టియు ఏస్థలమునందుఁగాని ఉష్ణమెట్టి సమయమున నధికముగాను ఎప్పుడు తక్కువగాను ఉండునో తేటపడును. శీతలమును తెలియపరచుటకు గూడ నిట్టిపటములు ప్రకటించియున్నారు. శీతలస్థితిని ఉష్ణస్థితిని గూడ తెలియఁజేయుట కేకపటములను గూడ కొన్నిటిని ఏర్పరచిరి.

సూర్యకిరణములు వాయుమార్గమున ప్రసరించిన మాత్రమున మనచుట్టును ఉండు వాయువు ఉష్ణమును స్వీకరించుటలేదు. కిరణములు భూభాగముపైఁబడినపిమ్మట భూమి ఉష్ణమును స్వీకరించుచున్నది. ఆయుష్ణసంపర్కము చేత (Radiation) చుట్టును నుండువాయువు ఉష్ణమును పొందుచుండును. ఇట్లుండనిచో భూభాగమున కున్నతముగనున్న పర్వత శిఖరములకు పోయినపుడు అతిశీతలముగ నుండుటయు, భూభాగమున కడుగునకు చనినపు డత్యుష్ణముగ నుండుటయు సంభవింపదు గదా! నిరక్షరేఖకు సమీపముననైన 15 వేల యడుగులఎత్తుగల శిఖరములకు పోయినపుడు ధృవమండలముల(Polar regions)జేరినట్లుండును. అక్కడ నీరు నీరువలెనుండక ఘనీభవించి గడ్డకట్టియుండును. కాని ఈయెత్తున నన్నిచోట్ల నిట్లుండుటకానము. దేశభేదములచేఁ గొన్నిస్థలములయందు 13-12 వేల యడుగుల ఎత్తునకే ఇట్టి శీతలము సమకూరుచుండును. ఇంతకన్న తక్కువ ఎత్తుగలప్రదేశములు గూడ ధృవమండల సమములుగ నుండినటుల ప్రాజ్ఞులు గనిపెట్టియున్నవారు. ఇందులకు ముఖ్యోదాహరణము మన హిమాలయపర్వతమే. ఈపర్వతమున కుత్తరపు సరిహద్దున తిబేతు మిట్టభూమియుండుటచే (Thibetan Plateau) నాపార్శ్వమున నధికదూరము ఎత్తుగ పోయినంగాని హిమవంతమగు ప్రదేశమును గానము. దక్షిణ పార్శ్వమున కొద్దిపాటి ఎత్తునకు పోయినప్పుడే గడ్డకట్టుకొని యుండిన నీటిని చూడవచ్చును.

సముద్రసామీప్యము శీతోష్ణస్థితి ననేకవిధముల మార్చుచుండును. భూభాగముష్ణమును స్వీకరించినంతటిలో జలభాగము స్వీకరింపక పోవుటవలనను అట్లు ఉష్ణమును స్వీకరించినవెనుక జలభాగముకన్న భూభాగము త్వరలో నుష్ణమునుపోఁగొట్టుకొనుట వలనను ఇట్టి భేదములు గలుగుచున్నవి. ఇంగ్లాండుదేశము దీవియగుటచే నన్నివైపుల సముద్రముచే నావరించఁబడియున్నది. ఇందువలన నా దేశపు శీతోష్ణాది

౪. నాగళ్ళు కట్టఁబడినవి; మనుష్యులు కాఁడులుసాగించినారు; పండితులు దేవతలను స్తుతించుచున్నారు.

౫. పశువుల పానమునకు తొట్లు సమకూర్పుఁడు. తోలు పగ్గములుకట్టి, మంచి యూట గలట్టియు నెప్పుడు తఱుఁగనట్టియు జలముగల లోతుబావినుండి నీళ్ళెత్తుదము.

౬. తొట్లు సమకూర్పఁబడినవి; మంచిపగ్గములు గలట్టియు మంచియుదకసేచనముతోఁ గూడినట్టియు క్షీణముగాని యూటగలట్టియు బావినుండి నీళ్లుతోడుము.

౭. అశ్వములను తృప్తిపఱుపుము. మేలుపంట పోగుచేయుము; దానిని సుఖముగా వహించుటకు రథముసమకూర్పుము. బావియే పెద్దనీళ్ళతొట్టిగానున్నది. దానికి రాతిచక్రమున్నది. మనుష్యుల పానార్థ మంసత్రకోశమును నీళ్లతో నింపుము.

పయి ఋక్కులనుబట్టి యాకాలమునందు పొలములకు బావులలోనుండి నీరు పారించుచుండినట్టు స్పష్టపడుచున్నది. పొలములకు నీరు పెట్టుటకు మాత్రమే కాక మనుష్యుల యొక్కయు జంతువులయొక్కయు పానముకొఱకయి యుపయోగించు బావులును వేఱుగనుండినట్టు తెలియవచ్చుచున్నది. ఇప్పటివలెనే యాకాలమునందును బావులలోని నీరు మోటగూఁకలతోను ఘటీయంత్రములతోను పయికి తోడఁబడుచుండెను. అయినను కృషికర్మలో మనదేశమం దిప్పుడు లేనివిశేషమొక్కటి యాకాలమునందుఁగానఁబడుచున్నది. మనవలె మనపూర్వులప్పుడు తమనాగళ్ళలాగుట కెద్దులనుపయోగింపక వానికి గుఱ్ఱములనుకట్టి తమపొలములను గుఱ్ఱముల తోడ్పాటుతోనే దున్నుచుండెడివారు. ఈయాచారమిప్పు డీభరతఖండమునందు లేకపోయినను యూరపుఖండమునం దంతటను వ్యాపించియున్నది.

ఆకాలమునందలి ఋషులు కృషికర్మయందు నిపుణులుగానుండినను, పశువుల మందలను బెట్టుకొనియుండినను, స్వర్ణరజతాది లోహముల ప్రయోజనము నెఱిఁగినవారయి యుండినను, వాణిజ్య వ్యాపారమును జరపుచుండినట్టు కానరాదు. వారప్పుడు యవాది ధాన్యములను పండించి యాహారార్థముగా నుపయోగించుకొనుచుండుటయేకాక పిండివంటలను జేయుటకును నేర్చినవారయి యుండిరి. అపూపములు మొదలైన యనేకభక్ష్యముల నామములు ఋగ్వేదమునఁ గానఁబడుచున్నవి. అప్పుడు వారు యథేచ్ఛముగా మాంసాహారమును సహిత మనుభవించుచుండిరి. ఆకాలమునందలిఋషు లితరమాంసములను మాత్రమే కాక యీకాలమునందు నిషేధింపఁ బడియున్న గోమాంసమును సహితము తమదేవతల కర్పించి తామును భక్షించుచుండిరి.

,,అఘాసు హన్యంతే గావోఽర్జున్యోః పర్యుహ్యతే''

౧౦ మం. ౮౫ సూ. ౧౩ ఋక్కు.

(మఘలయందు గోవులుచంపఁబడును; ఫల్గునులందుఁ బెండ్లిచేయుదురు.) ఈఋక్కునుబట్టి పెండ్లికూఁతును భర్తయింటికిఁ బంపుటకుఁ బూర్వమునందు గోవును జంపుట యాకాలమునం దాచారమయినట్లు కనఁబడుచున్నది.

,,పచంతితే వృషభాం అత్సి తేషాం పృక్షేణ య న్మఘవాన్ హూయమానః''

౧ మం. ౨౮ సూ. ౧౩ ఋక్కు.

(నీకొఱకు వృషభములను పచనముచేయుచున్నారు. ఇంద్రుఁడా! ఆహూయము చేయఁబడినవాఁడవై యందలి మాంసమును భక్షింతువు.)

ఈఋక్కునందు వృషభముల నింద్రునికొఱకు చంపఁబడునట్లు చెప్పఁబడినది. ఇటువంటి వాక్యముల నింకను బెక్కింటిని జూపవచ్చునుగాని యట్లు చూపుట యిచ్చుట నావశ్యకముకాదు.

,,మిత్రక్రువో య చ్ఛసనే న గావః పృథివ్యా ఆపృగ ముయాశయన్తే.''

౧౦ మం. ౮౯ సూ. ౧౪ ఋక్.

(శసన స్థానమునందు గోవులవలె నాక్రూరకర్ము లక్కడభూమిమీఁద పడియున్నారు.) యుద్ధమునం దసంఖ్యముగాఁ జంపఁబడి భూమిమీఁదఁబడియున్న శత్రువులను పశు విశసనస్థానమునందుఁ బడియుండు గోవులవలె నున్నట్లు చెప్పుటచేత నాకాలమునం దాహారమునిమిత్తము గోవులనుజంపెడుస్థలములు ప్రత్యేకముగా నుండినట్లుస్పష్ట మ్మగు చున్నది. అప్పటిఋషులు మహిషములు గొఱ్ఱెలు మొదలయిన జంతువులను భక్షించు వారయినట్లు తెలిపెడువాక్యము లనేకములు ఋగ్వేదమునం దున్నవి. ఈమాంస భక్షణాచారము వీరికి సింధునదీతీరప్రదేశమునందు నూతనముగా వచ్చినది గాక యీ దేశమునకు రాక పూర్వమునుండియు నుండియుండినదే. ఈఋషులాదియం దీదేశపు వారుకారనియు, ఆసియాఖండముయొక్క మధ్యప్రదేశమునుండి వచ్చినవారనియు, ఈవఱకే తెలుపఁబడెనుగదా! వీ రేప్రదేశమునుండి వచ్చినారని నిశ్చయముగాఁ దెలియక పోయినను, వీరికి పూర్వస్థానమొకటి యుండెననియు, అది యీదేశమునకంటె శీతలమయినదనియు, వారు పడమటనుండి తూర్పుముఖముగా ప్రయాణముచేసి యిచ్చటకు వచ్చినారనియు, సూచించెడువాక్యములు ఋగ్వేదమునందే కానవచ్చుచున్నవి.

,,అను ప్రత్న స్యౌకసో హువే తు విప్రతిం నరం

యం తే పూర్వం పితా హువే''—మం. ౧., సూ. ౩౦., ఋక్ ౯.

చేయ నేర్చినవారయి విశేషముగా సేద్యము చేయుచువచ్చిన వారగుటకు సందేహములేదు. కృషికర్మనుగూర్చి ఋగ్వేదమునందుఁ జెప్పఁబడినవానిలోఁ గొన్ని ఋక్కుల నిం దుదాహరించుచున్నాను.—

౧. క్షేత్రస్య పతినా వయం హితే నేవ జయామసి
గామశ్వం పోషయిత్న్వా సనోమృళాతీదృశే.

౨. క్షేత్రస్య పతేమధుమంత మూర్మిం ధేనురివపయో అస్మాసు ధుక్ష్వ
మధుశ్చుతం ఘృతమివ సుపూతమృతస్య నః పతయోమృళయంతు.

3. మధుమతీ రోషధీర్ద్యావ ఆపోమధుమన్నో భవత్వంతరిక్షం
క్షేత్రస్య పతిర్మధుమాన్నో అస్త్వరిష్యంతో అన్వేనంచరేమ.

౪. శునంవాహాః శునంనరః శునంకృషతు లాంగలం
శునంవరత్రాబధ్యంతాం శునమష్ట్రాముదింగాయ.

౫. శునాసీరావిమాంవాచం జుషేథాంయద్దివి చక్రాథుఃపయః
తే నేమాముపసించతం.

౬. అర్వాచీ సుభగే భవ సీతే వందామహేత్వా
యథా నః సుభగాససి యథా నః సుఫలాససి.

౭. ఇంద్రః సీతాం నిగృహ్ణాతు తాం పూషానుయచ్ఛతు
సానః పయస్వతీ దుహాముత్తరా ముత్తరాం సమాం.

౮. శునం నః ఫాలావికృషంతు భూమిం శునం కీనాశా అభియంతు వాహైః
శునం పర్జన్యో మధునా పయోభిః శునాసీరా శున మస్మాసు ధత్తం.

౪ మండలము, ౫౭వ సూక్తము.

౧. క్షేత్రపతితో మేమీపొలమును జయింతుము (సేద్యముచేయుదుము); అతఁడు మాగోవులను గుఱ్ఱములను పోషించునుగాక! ఈవిధముగా మమ్మతఁడుసుఖిం పఁ జేయునుగాక!

౨. ఓ క్షేత్రపతీ! పాలను ధేనువువలె మధురమైన జలమును మాకు కురిపింపుము. ఘృతమువలె రుచ్యమైన పవిత్రోదకమును మాకిమ్ము. ఉదకస్వాములు మాకు సుఖమిత్తురుగాక!

3. ఓషధులుమాకు మధురములగునుగాక! దివియు జలమును అంతరిక్షమును మాకు మధురములగునుగాక! క్షేత్రపతి మాకనుకూలుఁడగునుగాక! శత్రుబాధలేక మేమాతని ననుచరించెదము.

౪. వాహములు సుఖముగా పనిచేయునుగాక ! నరులు (కర్షకులు) సుఖముగా పని-
చేయుదురుగాక ! నాగలి సుఖముగా జరగునుగాక ! మోకులు సుఖముగాఁ
గట్టఁబడునుగాక ! ప్రతోదము సుఖముగా నడుపునుగాక !

౫. ఓశునా ! ఓసీరా ! ఈసూక్తము నంగీకరింపుఁడు. మీరాకాశమునందు సృజిం
చిన యుదకముతో భూమిని తడుపుఁడు.

౬. ఓసుభగురాలైన నాగంటిచాలా ! నీకు వందనము చేయుచున్నాము. ముందుకు
సాగుము. మాకు ధనమిమ్ము; మాకు ఫలము (పంట) నిమ్ము.

౭. ఇంద్రుఁడీనాగటిచాలును (సీతను) గ్రహించునుగాక ! పూషుఁ డామెను
ముందుకు సాగించునుగాక ! నాగటిచాళ్లు నీళ్ళతో నిండి మాకు ముందు సంవ
త్సర సంవత్సరమును పంటలిచ్చునుగాక !

౮. నాగలి భూమిని సుఖముగా పెల్లగించునుగాక ! మనుష్యులు సుఖముగా వాహ
ములను వెంబడింతురుగాక ! మధురమైనజలముతో పర్జన్యుఁడు భూమిని తడు
పునుగాక ! శునాసీరులు మమ్ము సుఖింపఁ జేయుదురుగాక !

ఇందుఁజెప్పఁబడిన క్షేత్రపతి సస్యాధిష్ఠానదేవత. కృషికర్మనుగూర్చి చెప్పఁబడిన వానిలో నింకొక్క సూక్తభాగమునుగూడ భాషాంతరసహితముగా నిందుదాహరించుచున్నాను—

౩. యునక్త సీరా వియుగా తనుధ్వం కృతే యోనౌ వపతేహ బీజం.
గిరాచశ్రుష్టిః సభరా అసన్నో నేదీయ ఇత్స్రృణ్యః పక్వమేయాత్.

౪. సీరా యుంజంతి కవయో యుగా వితన్వతే పృథక్
ధీరా దేవేషు సుమ్నయా.

౫. నిరాహావాన్కృణోతన సంవరత్రా దధాతన
సించామహా అవత ముద్రిణం వయం సుషేక మనుపక్షితమ్.

౬. ఇష్కృతాహావ మవతం సువరత్రం సుషేచనం.
ఉద్రిణం సించే అక్షితం.

౭. ప్రీణీతాశ్వాన్హితం జయాథ స్వస్తివాహం రథమిత్కృణుధ్వం.
ద్రోణాహావ మవత మశ్మచక్ర మంసత్రకోశం సంచతా నృపాణం.

౧౦ మండలము, ౧౦౧ సూక్తము

౩. నాగళ్ళుకట్టుము; కాఁడులను విస్తరింపఁజేయుము; నాగటిచాళ్ళలో బీజముఁ
జల్లుము. మనవాక్కులతో ధాన్యము భారవంతమగునుగాక ! పక్వమయి
చేరువ పొలమునకు కొడవం డ్లభిముఖ మగునుగాక !

"సనాయతే గోతమ ఇంద్ర నవ్య మతక్ష ద్బ్రహ్మ హరియోజనాయ &c."

౧ మం. ౬౨ సూ. ౧౩ ఋక్.

(ఓయింద్రుఁడా! ఈక్రొత్తమంత్రమును నీకొఱకు గోతమగోత్రుఁడు చేసెను &c)

ఇత్యాది ఋగ్వేదవాక్యము లనేకములు ఋషులేమంత్రకర్తలనియు, ఋగ్వేద
మంత్రములు పూర్వపువికొన్నియు తరువాతివికొన్నియు నున్నవనియు, ఘోషించు
చున్నవి. ఋగ్వేదములోని ప్రథమమండలమున ౧౯౧ సూక్తములుగలవు; వానికి
గోతమ కణ్వ కుత్సాదులను పదునైదుగురుఋషులను కర్తలనుగాఁ జెప్పుదురు. రెండవ
మండలమున ౪౩ సూక్తములుగలవు; వానికిఁగర్త గృత్సమదుఁడందురు. మూడవమండ
లమున ౬౨ సూక్తములుగలవు; వానికిఁగర్త విశ్వామిత్రుఁడందురు. నాలవమండలమున
౫౮ సూక్తములుగలవు; వానికిఁగర్త వామదేవుఁడందురు. అయిదవమండలమున ౮౭
సూక్తములుగలవు; వానికిఁగర్త అత్రియందురు. ఆఱవమండలమున ౭౫ సూక్తములు
గలవు; వానికిఁగర్త భరద్వాజుఁడందురు; ఏడవమండలమున ౧౦౪ సూక్తములుగలవు
వానికిఁగర్త వశిష్ఠుఁడందురు. ఎనిమిదవమండలమున ౯౨ సూక్తములుగలవు; వానికి
గర్త కణ్వుఁడందురు. తొమ్మిదవమండలమున ౧౧౪ సూక్తములుగలవు; వానికిఁగర్త అంగీ
రసుఁడందురు. పదవమండలమున ౧౯౧ సూక్తములుగలవు; పయియెనిమిది మండ
ములకువలె నొకఋషిగాక మొదటిమండలమువలెనే దీనికిని కర్తలనేకులని చెప్పుదురు
ఈకడపటి మండలములోని సూక్తములు తక్కినవానికంటె నూతనములైనవని చెప్పు
చున్నారు. ప్రసిద్ధమైన పురుషసూక్త మీమండలములోనిదే.

మనపురాణములలో వర్ణింపఁబడిన ట్లరణ్యములలో వసించువారుగాక మంత్ర
కర్తలయిన ఋషులు మనవలెనే పట్టణములలో వాసముచేయుచు భార్యాపుత్రాద
లతో సంసారముచేయు గృహస్థులుగానుండిరి. ఈఋక్కులుచేయఁబడిన కాలమునంద
మనపూర్వులు క్రొత్తగావచ్చి యిప్పుడు పంజాబనఁబడెడి సింధునదీప్రాంతదేశమునందు
జేరియుండిరి. వీ రాసియాఖండముయొక్క మధ్యభాగమునుండివచ్చి తమకుఁ బూర్వ
మందక్కడనుండినయనాగరికులయినజనులతో యుద్ధముచేసి జయించి వారినరణ్యములకు
బాఱఁద్రోలి వారిదేశమును క్రొత్తగా నాక్రమించుకొనిరి. ఇట్లీభరతఖండమునకు ద
డెత్తివచ్చి సింధునదీతీరప్రదేశములను మొదట నాక్రమించుకొన్నమనపూర్వు లార్యు
లనఁబడెడివారు. ఆర్యశబ్దమునకు కృషీవలుఁడని యర్థమనియు, ఆర్యులు కృషియే
ముఖ్యవృత్తిగాఁ గలవారగుటచేత వారికాపేరు వచ్చినదనియు, కొందఱు విద్వాంసుల
చెప్పుచున్నారు. వ్యవసాయము చేయువారగుటచేత వారికాపేరు వచ్చినను రాకపోయి
నను, వారప్పటికే యితరులకంటె నెక్కువనాగరికత కలవారయి కృష్యాదికర్మల

# హిందూదేశ పూర్వచరిత్రసంగ్రహము.

## ౧. ప్రకరణము.—వైదికకాలము.

ఆదికాలమునుండియు మనపూర్వులు నిజమైనచరిత్రమును వ్రాయుట కలవాటు పడినవారు కారు. అందుచేత మనదేశముయొక్క చరిత్రమును యథాక్రమముగా వ్రాయుట సాధ్యము కాదు. అయినను మనపూర్వులు రచియించిన వేదాదిగ్రంథములవలన మనపూర్వులయొక్క యాచారవ్యవహారములను సాంఘికస్థితిని మతరీతిని గొంతవఱకుఁ దెలిసికొనవచ్చును. మనగ్రంథములలో నెల్ల ప్రాచీనములయినవి వేదములు. వేదములన్నిటిలోను ఋగ్వేదము మిక్కిలి పురాతనమైనది. ఒక్క మనదేశమునందుఁగల గ్రంథములలో నేగాక లోకములోఁగల గ్రంథములలో నేదియు ఋగ్వేదమంత పురాతనమయినదిగాని యంతకంటెఁ బ్రాచీనమయినదిగాని లేదు. మన పూర్వులయొక్క స్థితిగతులను దెలుపుటలో ఋగ్వేదము పరమప్రయోజనకరమయినదిగా నున్నది. వేదఋక్కులు రచియింపఁబడినకాల మేదియో నిశ్చయముగాఁ దెలియకపోయినను, ఋక్కులు నాలుగు వేలసంవత్సరముల క్రిందట నారంభింపఁబడి తరువాత నాఱునూఱుసంవత్సరములవఱకును జేయఁబడుచువచ్చినవని యిప్పటి పశ్చిమఖండపండితు లనేకులూహించుచున్నారు. ఋగ్వేదమంత్రములను రచియించినమనపూర్వులు ఋషులనఁబడుచుండిరి. వేదములు మనుష్యులచేతఁ జేయఁబడినవి కావనియు, అవి నిత్యములయి యనాదిగా నున్నవనియు, మనపెద్దలు కొంతకాలమునుండి చెప్పుచువచ్చుచున్నను వేదకర్తలయిన ఋషులే ఋక్కులను దాము రచియించితిమనియు నందుఁగొన్ని పురాతనములును గొన్ని నూతనములునువనియుఁ జెప్పియుండుటచేత నిప్పటి మనవారి వాదము విశ్వాసార్హమయినది కాదు. ఇందలిసత్యము తేటపడుటకయి ఋగ్వేద సంహితలోని రెండు ఋక్కులనుమాత్ర మిందుదాహరించుచున్నాను—

"ఏతాని వా మశ్వినా వర్ధనాని బ్రహ్మస్తోమం గృత్సమదాసో అక్రన్."

౨ మం. ౩౯ సూ. ౧ ఋక్.

(ఓఅశ్వినులారా! దీనిని ఈమహాస్తోత్రములను గృత్సమదసుఁడు మీకొఱకుఁ జేసియున్నాఁడు.)

్రధనపరచుకొనెను. ఇతని కాలములోనే అనఁగా షుమారు అయిదువందల సంవత్సరముల క్రిందట 'బుడుతకీచులు' అను పోర్చుగీసుదేశస్థులలో నొకఁడగు 'వాస్కోడిగామా' అనునతఁడు ఉడిపి దగ్గరనుండు ద్వీపములలో మొదటఁజేరెను. క్రీ. శ. 1505వ సంవత్సరములో బుడతకీచులు నరసింగరాయని దేశములో నెక్కడనయినను గోట గట్టుకొనుటకు నతని రాయబారి యాజ్ఞఁ బడసిరి.

30. ఇంతేగాక నరసింగరాయఁడు చాల దైవభక్తి గలవాఁడుగా కనపడుచున్నాఁడు. దక్షిణాదినుండు రామేశ్వరము, శ్రీరంగము మొదలుగాఁగల మహాస్థలములను సేవించినట్లు శాసనములు గన్పట్టుచున్నవి. అతనికి తిప్పాంబ, నాగాంబ, ఓబాంబయను ముగ్గురు భార్యలు. మఱియు నింకెందరు గలరో, వారికి పుత్రులెందరో, స్పష్టముగఁ గానరాకుండెను. కాని ఇటీవల రైసుగారు కనిపెట్టిన తామ్రశాసనమును బట్టి యీవిషయము గొంత తేటయగును. దానివలన నీవంశస్థులలోఁ జివర వారయిన సదాశివరాయఁ డెవరో కూడ తెలియవచ్చుచున్నది. దీనినిబట్టి చూడఁగా నరసింగుని ప్రథమ భార్యయయిన తిప్పాంబకు నరసింహుఁడను కొడుకు గలఁడు. విజయ నగరాధీశులలోనే సర్వోత్కృష్టుఁడయిన కృష్ణరాయనిఁగన్న భాగ్యము నాగాంబదయి యున్నది. మూడవ భార్యయయిన ఓబాంబకు రంగక్షితీంద్రుఁడు, అచ్యుతరాయఁడు కలిగెను. రంగక్షితీంద్రుని కొడుకు సదాశివరాయఁడు. సదాశివుని సోదరిని రామరాజున కిచ్చిరి. అతఁడు తేలుకోట విజితుఁడు.

31. ఇఁకఁ బైననుడివిన ఆంధ్రభోజుఁడయిన కృష్ణరాయని చరితము చెప్పఁబడును. అతఁడు క్రీ. శ. 1484 న జన్మించెను. అతఁడుగొప్పయోధుఁడు, రాజ్యనిర్వాహకుఁడు, ప్రజారంజకుఁడు, సంస్కృతాంధ్ర కర్ణాట భాషోద్ధారకుఁడు. రాజ్యమును యుద్ధమును స్వయముగా నడిపెను. వారు క్రీ. శ. 1512 మొదలు 1530 వరకు ఏకచ్ఛత్రముగఁ దల్లివలె ప్రజలను పాలించెను. అతనిది రామరాజ్య మనవచ్చును. బుడతకీచు గ్రంథకర్తలతనిరాజ్యమునుగుఱించి వ్రాసిరి. యుగంధరసదృశుఁడయిన అప్పాజి మంత్రి కృష్ణరాయని కాలములోను, అతనితండ్రి కాలములోను ప్రజా సంరక్షణ చక్కగాఁ జేసెను. దక్షిణ హిందూస్థానములోఁ గృష్ణరాయని ప్రభుశక్తి, ఐశ్వర్యము నిరుపమానములు. తుదకు కృష్ణరాయఁడు కృష్ణ మొదలుకొని కావేరి వరకునుండు దేశమును దోర్బలముచే సంపాదించి పాలించెను. అతనిక్రింద 77 గురు సామంతరాజు లుండిరట. వారిలోముఖ్యులు బీజపూరు, గోలకొండ, కూల్బర్గ, మధుర, తంజావూరు, జింగి, చెన్నపట్టణము, వినుకొండ, పెనుకొండ, చిట్టలదుర్గము, రత్నగిరి, ఇక్కేరి, మైసూరు, శ్రీరంగపట్టణము, వెల్లూరు, కృష్ణగిరిలోనుండు రాజులు.

మాత్రమే రాజ్యముఁజేసెను. ఇతఁడు అనామకతరువు. ఆరవరాజు దేవరాయ. ఇతఁడు ప్రముఖుఁడు. ఇతనికి సామంతరాజులు అంగవంగకళింగాద్యధిపతులు. ఇతనికి పదివందలమంది తురకగుఱ్ఱపు తురుపుకలదు. ఇతఁడు 1419 మొదలు 1446 వ సంవత్సరమువరకు రాజ్యముఁజేసెను. ఇతనికాలములో 'తైమూరు'యొక్క కుమారుఁడయిన 'సామర్కండు' ప్రభువైన 'షారుఖు' సుల్తాన్ ప్రభువునుండి 'అబుదల్ రజఖ్' అను రాయబారివచ్చెను. అతఁడు 1448వ సంవత్సరములో మంగుళూరులోదిగి విజయనగరములో షుమారేడుమాసములుండెను.

27. అతఁడు వక్ష్యమాణరీతిని ఈపట్టణమును వర్ణించెను. "ప్రపంచమందంతట ఇట్టి పట్టణమును నేనుచూడలేదు సరియెకదా, వినిగూడనుండలేదు. దీనికి సప్తప్రాకారములుగలవు. వాని మధ్యమధ్య నిండ్లవరసలున్నవి. బజార్లు బహువిశాలములుగనున్నవి. వానియందనేకవిధములయిన సువాసనగల పుష్పములు విక్రయింపఁబడును. గులాబీపువ్వులు విశేషము. ఎల్లప్పుడుదొరకును. షరాపులు వజ్రవైడూర్యరత్నములను కెంపులను బాహాటముగ నిర్భీతితో నమ్ముదురు. దేవునిదివానుఖానాలోనున్న ఖోజాలుసమేతు న్యాయపరిపాలనఁజేయుదురు. రాజధనము నేలకొట్లలోఁబోసియున్నది. ఆకొట్లు, అంచువరకు కరగినబంగారముతో నిండిన బావులవలెనున్నవి. అక్కడ నొకటంకసాలగలదు. అందులో వరహా, అందులో సగము ఖరీదుగల పరతాబ, అందులో పదియారవవంతుగల ఫానము అనుబంగారపు నాణెములును, ఫానమునకు సమానమయిన వెండినాణెము తారుననుదానియు, దానిలో సగమునకు దొరకు జిత్తల్, అను రాగినాణెమును కరగింతురు. ఈనాణెములలోఁగొన్ని నేటివరకుఁ గనిపించును.

28. తరువాత రాజులిద్దరు. వారుమల్లికార్జునుఁడను రెండవ విజయరాయఁడు (1446-67), విరూపాక్షరాయఁడు (1468-94) అనువారు. వారి యసమర్థతచే విజయనగరమహాస్థితి చాలమట్టుకు మట్టమయ్యెను. మొదటి వంశము విరూపాక్షునితో సరి.

29. నరసింగవంశము అను రెండవవారు సంస్థానాధిపతులు ఎటులనయిరో అంత స్పష్టముగాఁ దెలియదు. వారిలో మొదటివారగు నరసింగుఁడు దక్షిణకొంకణమగు తులవదేశమునుండివచ్చినటుల నగుపడును. విరూపాక్షుఁడు అపుత్రవంతుఁడగుటంజేసి వానిని దత్తత చేసికొనియుండనోపు. అతఁడు ప్రవీణుఁడై ద్రవిడ దేశమువరకు తన విజయధ్వజమును వ్యాపింపఁజేసి రాయవెల్లూరులోను చంద్రగిరిలోను గట్టి దుర్గములను గట్టెను. మఱియు నతని ప్రభుత్వము బంగాళాఖాతపు టొరనున్న దేశములంతటను వ్యాపించినటుల గానవచ్చుచున్నది. కావేరీ ప్రవాహము వచ్చుచుండఁగా సేనతో దాటి తన శత్రువయిన నాగమంగలుని వశపరచుకొని శ్రీరంగపట్టణమును

చెప్పెదరు. ఇతని రాజ్యకాలముతాలూకు కొన్నిశాసనములు మాత్రము మైసూరులో నున్నవి. ఇతనికి చాలబిరుదులున్నటుల గనఁబడుచున్నవి. జగత్ప్రభువని, ప్రతిపక్ష ధ్వంసియని, ఆజ్ఞోల్లంఘితశాస్త్రి, శ్రీమస్మహా రాజాధిరాజ, పూర్వపశ్చిమ దక్షిణ సముద్రాధీశ, అశ్వపతి, గజపతి, యీలోనుగాఁగల బిరుదులుగలవు. ఈకాలములో తురకలు విజయనగరముమీద రెండుపర్యాయములు దండెత్తిరి. ప్రథమములో (1365-1366) వారుజయించిరి. రెండవపర్యాయము (1378) వారు జితులయిరి. ఈ రాజు చిన్నకొమాళ్లలో నొకఁడు మైసూరునకు దక్షిణముననుండెడు నంబినగోడు (నీలకంఠేశ్వరపురము) తాలూకానధిపతిగా 'హడినాడు' గ్రామములోనుండెను. క్రీ. శ. 1368 సంవత్సరమున బుక్కరాయఁడు జైనులకుఁ శ్రీ వైష్ణవులకుఁ గలిగిన మత చర్చను స్వయముగావెళ్ళి పరిష్కరించినట్లు కనఁబడుచున్నది. దీనిని గురించినశాసనము 'శ్రవణబెలగోల' అనుగ్రామములోనున్నది. దానిని శ్రీరామానుజాచార్య శాసనమం దురు. ఇతనికి స్వమతాచారము దురభిమానము లేక సర్వమతములయందు సమత్వబుద్ధి యున్నట్లును, ఇతని రాజ్యము ప్రజాసౌఖ్యావహముగా నున్నట్లును, ఇందువల్లఁ గని పించుచున్నది. ఇతని మంత్రి బ్రాహ్మణుఁడు. ఇతని సేనాపతి జైనుఁడు.

24. మూడవరాజు రెండవ హరిహరుఁడు. ఇతఁడు బుక్కని పెద్దకొమారుఁడు. (1380 - 1404) ఇతని కాలములో వీరప్రతాప అనుబిరుదు క్రొత్తగాలభ్యమయినది. ఇతనికాలములో విజయనగర రాజ్యము స్థైర్యమువహించెను. ఇతఁడు దక్షిణము వరకు తన రాజ్యమును వ్యాపింపఁజేయుటకు యత్నించెను. ఇతని శాసనములు హంపి, బేలూరు మొదలుకొని చిట్టలదుర్గము, హరిహర, హస్సాను, ధారువాడ, చెంగల్పట్టు, తిరుచి నాపల్లివరకు వ్యాపించెను. 1380వ సంవత్సరములో గోవానుండి తురుష్కులను దఱుమఁ గొట్టెను. తండ్రివలెనే శైవ, వైష్ణవ, జైనమతములను సమముగాఁజూచెను. ఇతని కాలములో శ్రీవిద్యారణ్యుల సోదరులును వేదభాష్య కర్తలును అయిన సాయనుఁ డిత నికి మంత్రి.

25. నాల్గవరాజు రెండవబుక్కరాయఁడు. అతనికిదేవరాయ ప్రతాప దేవరాయ యని రెండుపేళ్ళు. (1406-15) ఇతని ముఖ్యమంత్రి మాధవమంత్రి. అతనిపేరున 'తల కాడ' గ్రామముదగ్గర కావేరికి వంతెనకట్టఁబడియున్నది. ఇతని కాలములో కర్ణాట, తెలుఁగునాడు మొదలు దక్షిణకొంకణమువరకు ప్రభుత్వమువ్యాపించియుండెను. వీరి ప్రతిపక్షులయిన భామినీ తురక ప్రభువులుకూడఁ బ్రబలులగుటంజేసి వీరి దేశము ఉత్త రమునకు వ్యాపింప లేకపోయెను.

26. తరువాత అయిదవ రాజయిన విజయరాయఁడు రెండు సంవత్సరములు

లుండెను. మధ్యమధ్య గుహలు, రమ్యములయిన లోయలు, వాగులు గన్పట్టు. దీని ఇపుడు హంపిశాసనమనుదురు. ఇది అతిచిత్రము, విచారకరము, శోధనీయము

21. వంశస్థులు—ఈ రాజ్యము నేలిన ప్రభువులు మూడువంశములవా నిద్దఱమాత్ర మే ప్రశంశింపఁబడుదురు. ఏలయన రెండవ తెగవారి నాశనముతో స్థాని కుల స్వాతంత్ర్యముగూడఁ బోయెను.

22. మొదటి వంశము—ప్రథమమున విజయనగరపు సింహాసనాధిపతులు హక్క—అను హరిహరరాయలు. క్రీ. శ. 1344 వ సంవత్సరములో వారంగల్ నుండి తురకలను దఱుమఁగొట్టిన హిందూ ప్రభుసంఘములో వీరొకరుగాఁ జెప్పఁబడుచున్నారు. అప్పుడే తులవదేశమనియెడు దక్షిణ కన్నడదేశము విజయనగర సంస్థానాధికారమునకు లోఁబరుపఁబడెను. క్రీ. శ. 1342 వ సంవత్సరములో భరతదేశమునుజూడవచ్చిన 'ఇబుబయటొ' అను ఆఫ్రికాబాటసారి హనోరాదేశపు తురకప్రభువు హరిహరరాజునకు సామంతుఁడనివ్రాసెను. అరేబియన్ సముద్రపుటోర దక్షిణకొంకణదేశపు ప్రభువులయిన జైనరాజులుగూడ హరిహరునకు లోఁబడినటులఁ గానఁబడుచున్నది. సామంతరాజుల కప్పములు వసూలుపరచుటకు బర్కూరు అను గ్రామములోను మంగలూరు అను గ్రామములోను నిద్దరధికారులను నియమించిరి. మఱియు హరిహరరాయఁడు భూమిసిస్తును సవరించినట్లు నగుపడుచున్నది. రయితునకు సగముపాలును, భూమి ఖావందునకు 4వ పాలును, దైవబ్రాహ్మణులకు 12 వ వంతును, సర్కారునకు 6వ వంతు నిచ్చునటుల నేర్పాటుఁజేసెను. ఇది హిందూధర్మశాస్త్ర సమ్మతము, ప్రాచీనన్యాయముగాని అపూర్వన్యాయముగాదు. భూమిని సరిగా కొలువలేదుగాని దానియందు నాటుటకు కావలసిన విత్తుల మొత్తమునుబట్టి అందాజుగా పాయింపుఁజేసిరి. సర్కారున కియ్యవలసిన పైకముమాత్రము రొక్కముగా చెల్లింపవలసియుండెను. మయిసూరు ప్రదేశమునకు వెలపలనుండిన క్రీ. శ. 1340 వ సంవత్సరపు శాసనము హరిహరుని విషయమైయున్నది. మయిసూరుదేశములో 'హొన్నూరు' గ్రామములో నొకరాతిమీద 'హరియప్పవొడియర్' పక్షమున యుద్ధముచేసి మడిసినవారి గుఱించి యొక శాసనము గలదు. అది క్రీ. శ. 1346 వ సంవత్సరపుది. కనుక హరియప్ప హరిహరుఁడని శాసనవిజ్ఞానులునుడివిరి.

23. ఈవంశస్థులలో రెండవవారు హరిహరుని తమ్ముఁడైన బుక్కమహీపతి. ఇతఁడు క్రీ. శ. 1358 మొదలు 1374వ సంవత్సరములవరకు రాజ్యముఁజేసెను. అంతకుఁ బూర్వము అనఁగా క్రీ. శ. 1350 వ సంవత్సరము మైసూరు సంస్థానములోని కోలారు డిస్ట్రిక్టులోని 'గోరిబిద్నూరు' తాలూకాలోని 'హొసపట్టణము'లో నివసించినటుల

విశేషద్రవ్యముకొనిపోయిరి. దీనినిబట్టిచూడఁగా తురుష్కులకు ద్రవ్యాశయేకాని దేశాశ లేనటుల దెల్లంబగు.

16. క్రీస్తుశకము 1318వ ఏటితుదనుగూడ హిందూరాజు 'డియోగరి' పట్టణము నేలెను. అప్పుడు ఢిల్లినుండి తురకప్రభువువచ్చి యతనికి స్థానభ్రంశముఁ జేసెను

17. అయిదేండ్లయిన తర్వాత వరంగలునకు 'టోగ్లాకు' లవల్ల నా గతియే గలిగెను.

18. ఈవిధంబున నీ గొప్పహిందూరాజ్యంబులు తురకప్రభుత్వముచేఁ దిరోహితములు కావలసివచ్చెను. కాని యీాగతించిన రెండురాజ్యములలో నొక్కటియగు 'వరంగల్' సంస్థానమునుండి దైవవశంబున విజయనగరసంస్థానంబుదయించి 250 సంవత్సరములు ప్రభచే వెలింగి తురకలను దక్షిణమునకు రానియ్యకుండనడ్డగించెను. ఇంచుమించుగా నీసమయముననే అనగా 1347 వ సంవత్సరములో దీనికిఁ బ్రత్యర్థియయిన 'కూల్బర్గ' అనుస్థలములో 'భామినీ'రాజ్యము అను తురకప్రభుత్వముకూడ నుద్భవించెను.

19. విజయనగరపు జన్మనుగుఱించి ఆరుగాథలుకలవు. వీనిలో నుత్పత్తిని గుఱించి పరస్పరభేదము లెక్కువగనున్నను దానికి ముఖ్యకారణభూతులయిన వారి విషయ మైకకంఠ్యము నేవహించియున్నవి. వీరు ముగ్గురు. ఎవరన. హరిహరఅను హక్కరాయలు, బుక్కమహీపాలుఁడు, శ్రీవిద్యారణ్యస్వాములను అపరనామముగల సర్వజ్ఞులయిన మాధవాచార్యులు. హక్క, బుక్క, సంగమకుమాళ్ళు. శ్రీ విద్యారణ్యులు జ్ఞాననిష్ఠులు, ఐహికాముష్మిక విద్యలయం దమితకుశలులు. వీరికిఁ దెలియనివిలేవు. వీరు సంగమ బుక్క హరిహరులమంత్రి. సంగమ అను పేరువారు ఈవంశస్థులలో నిద్దరు రాజులు. వీరిలో నెవనికి మాధవామాత్యులు మంత్రియో నిశ్చయముగఁ దెలియదు. ఎవరికైనను వారి యనుభవము, ప్రజ్ఞావిశేషము, దేవతానుగ్రహము, అమితద్రవ్యము, ఈ సంస్థానాభివృద్ధియందు వినియోగించిరి. హక్క, బుక్కయను వారు సామాన్యపు పాలెగార్లుకారు. కాని మయిసూరు సంస్థానీకులగు హొసలప్రభువులకు సామంతప్రభువులయియుండనోపుదురు. వీరివంశావళింజూడ చంద్రవంశస్థులలోని యాదవ వంశోత్పన్నులయి నటుల గన్పట్టు.

20. తుంగభద్రా దక్షిణతీరంబున శ్రీ విద్యారణ్యులవారు విద్యానగరంబను పట్టణంబునుగట్టిరి. దానినామమును కొన్ని సంవత్సరముల తరువాత విజయనగరమని మార్చిరి. ఈపట్టణము క్రీ. శ. 1336 వ సంవత్సరము కట్టినటులు చెప్పఁబడుచున్నది. అదిచింత్యము. ఈపట్టణము నలుదిక్కులఁ గొండలతో సమానమైన పెద్దరాళ్ళుండెను. కొన్నిచోట్ల ఒకదానిమీద మఱియొకటియుంచినటులఁగన్పట్టు రాళ్లగుట్ట లనేకము

గిరి' మహారాష్ట్రములోని యాదవ సంస్థానమునకు రాజధాని. ఆసంస్థానము మైసూరు దక్షిణమువరకు వ్యాపించెను. 'వరంగల్' తెలుగు నాడు అను నాంధ్రసంస్థానమునకు రాజధాని. అది ఓఢ్రదేశమంతయు హైదరాబాదులోని మద్రాసు ప్రెసిడెన్సిలోని తెలుఁగు జిల్లాలన్నియు వ్యాపించెను. ఇపుడు ఆయుభయ సంస్థానముల మహోన్నతిని సూచించు రాళ్ళగుట్టలు, శిథిలమైన దేవాలయములు కోటబురుజులు మాత్రమే కాని యితర ప్రత్యభిజ్ఞ లేమియుఁ గానరావు. లక్ష్మి స్థిరముకాదనుట కిదియొక గుర్తు.

12. పూర్వము దౌలతాబాదునగరము విశాలమైన పట్టణమేగాక గొప్పకోట దుర్గముకూడ కలది. ఇప్పటికి అక్కడి అజంటాగుహలు, ఎల్లోరాగుహలు ప్రాచీన శిల్ప విజ్ఞానమును సూచించుచున్నవి.

13. ఓరగల్లు అను వారంగలులో నిప్పటికిని గోచరమగు కాలువలు మొదలయిన నీటిపనులు దానిపూర్వపు గొప్పస్థితినిజెప్పక చెప్పుచున్నవి. ఇంకను అక్కడక్కడ నున్నగుర్తులు దాని మహా పదవిని, అప్పటి దేశస్థుల యభ్యుదయమును, అందువలన తురుష్కులకు గలిగిన యసూయతను, వారి ప్రభువయిన అల్లా వుద్దీన్ కిలిజీయొక్క క్రీ. శ. 1294వ సంవత్సరములో డియోగిరిపై దండయాత్రను సూచించుచున్నవి. ఈయేడుమొదలుఁ తురకలు డియోగిరి కోటనుగాఁజేయుటకు యత్నించిరి. ప్రథమ యత్నమున వారియాశ ఫలింపక పోయినను జాలధనమునుమాత్రము దోచుకొని పోయిరి. తిరిగి అనఁగా 1308వ సంవత్సరములో డియోగిరి మీదికి దండెత్తివచ్చి, యారాజును ఢిల్లీ ఫాదుషాకు సామంతరాజుగాఁ జేసికొనిరి.

14. తర్వాత నేటిలో వారంగల్ మీదికి ముసలమనులు దండెత్తుటంబట్టి యారాజు ఢిల్లీ ఫాదుషాకుఁ గప్పముగట్టుటయగాక యేటేట సుంకము చెల్లించుటకు నొడఁబడియెను. అంతటతృప్తినొందక నింకనుదక్షిణమువరకు తురుష్కులువ్యాపింప నుద్దేశించిరి. ఢిల్లీఫాదుషాఅయిన అల్లావుద్దీన్‌కు ఇష్టుఁడయిన 'మాలిక్కాఫర్' అను సేనాపతి మైసూరు దేశములోనున్న 'హాస్సక్' జిల్లాలోని హాలిబేడ్ అని ప్రకృతనామముగల ద్వారసముద్రము నేలు హోసయలవంశపురాజులలోని బెల్లాలదేవుని క్రీ. శ 1311 వ సంవత్సరమునఁగలసి యతనిని యుద్ధమునందోడించి యతనివిశేషద్రవ్యమునుబుచ్చికొని యతనితో సంధికొప్పుకొనెను.

15. ఇంతకుఁదృప్తినొందక తిరుచనాపల్లి తంజావూరు మలయాళ దేశములకుఁ బ్రభువులయిన పాండ్యరాజుల రాజధానియగు మధురాపురంబుపై తురుష్కులువెడలి, అప్పటి రాజులలో నిద్దరి యన్నదమ్ములకు వైరముండఁగా వారిలో నొకరిపట్టుచేరి

శాసనాక్షర విజ్ఞానము అను శాస్త్రిమందు మైసూరుదేశమున శ్రమచేసి అనేక శాసనములను వెల్లడిలోకి తెచ్చినారు. అందువల్ల మైసూరు జిల్లాలోనే క్రీస్తుశకము 1344 మొదలు 1704 వరకు లోనుగాఁగల 360 యేండ్లలో 425 విజయనగరపు శాసనములను గనిపెట్టినారు.

5. విజయనగరపు సంస్థానముయొక్క చారిత్రమును సక్రమముగా తెలియఁబరచునవి పైనుడివిన శాసనములేగాక ఆసంస్థాన జీవద్దశలో నితర దేశీయులైన బాటసారులు నిష్పక్షపాతముతో పూస గుచ్చినటుల వ్రాసిన యంశములుగూడ ప్రమాణములు.

6. మఱియు, పూర్వపు మహోన్నతస్థితిని జ్ఞాపకమునకుఁదెచ్చి మనస్సంతాపకారులగుచు నేటికిని గనఁబడు హంపిలోని విచిత్ర నాశనములుకూడ ప్రత్యభిజ్ఞారూపములయిన ప్రమాణములు.

7. విజయనగరపు విషయమై కథ వ్రాయవలెనను వానికి ఉదాహృతములైన పై మూడే సాధనములు.

8. ఇందు విజయనగర సంస్థానచరిత్ర—దాని ప్రారంభమైన క్రీస్తుశకము 1336 మొదలు దానిలయము కావించిన 1565 వ సంవత్సరములోని తేలాకోట యుద్ధమువరకు మొదట సంక్షేపముగా వ్రాయఁబడును. తరువాత ఇప్పటికిఁ గనఁబడు హంపినాశనములను గుఱించి కొద్దిగా వ్రాయఁబడును.

9. ఈసంస్థానోత్పత్తిని లెస్సగాఁ దెలియుటకు 13వ శతాబ్దాంతములోను 14వ శతాబ్దారంభములోను దక్షిణ హిందూస్థానముయొక్క చరిత్రఁ జెప్పుట యావశ్యకము. అది సంక్షేపముగాఁ జెప్పఁబడును.

10. పూర్వకాలమందు దక్షిణ హిందూస్థానమనఁగ, నర్మదా తీరమునకు దక్షిణభాగము మొదలు కన్యాకుమారివరకు నుండు భరతఖండము. తర్వాత తురుష్కులు నర్మదా కృష్ణవేణి మధ్యనున్న దేశమునకు ప్రభువులై అక్కడ నివసించి ఆదేశమునకే దక్షిణము అని పేరు పెట్టిరి. ఇప్పటికి ఆనామమే వ్యవహారములో నున్నది.

11. 13 వ శతాబ్దాంతమందు తురకలు దక్షిణ దేశమును స్వాధీనము చేసికొనవలెననియు, అందలి ధనము దోచుకొనవలెననియు, నుద్దేశించి దానిపై దండెత్తిరి. ఆకాలములో ఆదేశములోఁ జిన్నచిన్న ప్రభువులుండిరి. వారి యూరుపేళ్లు మనకుఁ దెలియు గుర్తు లిప్పుడేమి కానరావు. ఆకాలములో 'డియోగిర' అనియు 'వరంగల్' అనియు రెండు హిందూరాజ్యము లుండెను. దవులతాబాదు అను పేరుగల 'డియో

# శ్రీ విజయనగరమనెడు విద్యానగరము.

ఈసంవత్సరము జనవరి నెలలో నొకమాటును జూన్ నెలలో నొకమాటును, బూర్వకాలమందు విద్యానగరమనియు విజయనగరమనియుఁ బిలువఁబడి యిపుడు హంపి నాఁబరఁగు గ్రామంబునకు వెళ్ళియుంటిని. దానిచరిత్రము కొంత నీదిగువను వ్యావహారిక భాషలో సంక్షేపముగ వ్రాయఁదలఁచితిని. దీనికి మాతృక హూణభాషలో నిటీవల మైసూరులో నిచ్చిన చక్కని యుపన్యాసము.

2. పూర్వకాలమందు విజయనగర సంస్థానము గొప్పదియైనను దానినిగుఱించి సంపూర్ణమైనట్టియు వాస్తవమైనట్టియు చారిత్రలేదు. అది విచారణీయమే. కనుక మనకు దానినిగుఱించి తెలిసిన విషయము అంత విశ్వసనీయముగాదు, తృప్తికరమునుగాదు.

3. మొదట, కొన్ని రాజ్యములగుఱించి అప్పటికాలపు హిందూకవులు వ్రాసిన గ్రంథములు కొన్ని కనఁబడుచున్నవి. అయితే వీనిలో కవిత్వ చమత్కృతి కొఱకు యథార్థ కథను అలంకరించుటంజేసి యుందు కల్పన యెంతయో నిజమెంతయో కనిపెట్టు తత్వజిజ్ఞాసుని యత్నము కష్టసాధ్యమే.

4. తర్వాత అప్పటి కాలీనులును గ్రంథకర్తలునగు కొందఱు తురుష్కులు ఈ విషయమును గుఱించి వ్రాసిరి. అందులో ముఖ్యుఁడు ఫెరిస్తా అనునతఁడు. వీరికి హిందువులయందు ప్రేమతక్కువగాన వీరు వ్రాసిన వృత్తాంతములు మహమ్మదీయుల యెడలఁ బక్షపాత యుక్తముగా నుండును, గాన అంత నమ్మవలసినవికావు. కనుక నిజమయిన చరిత్రఁ గోరువారికి శిలాతామ్రాది శాసన విజ్ఞానమే ఆధారము. కొన్ని శాసనములు ఛందోబద్ధములైనను, కాల్పనిక కథలను గలవిగావు. నిజమైన సంగతులను గూర్చి రాళ్ళయందు అక్షర రూపకముగా చెక్కఁబట్టి, వాని కర్తలు కారయితలు కాలాంతరముచే నశించినను అవిమాత్రము కాలగతి కింకను లోనుగాక యున్నవి. సాధారణముగ రాజన్యులు దేవబ్రాహ్మణులకు దానమిచ్చునపుడు శిలాశాసనములు వ్రాయించిరి. వానిలో ప్రథమమున దాత అయిన రాజుయొక్క వంశవర్ణన, ప్రతిగృహీత నామము, దానకాలము, దానికి నిమిత్తముకూడ నుండును. బహుకాలములనుండి యున్న శాసనములను బట్టి ఇంచుమించుగా విజయ నగర రాజులయొక్క వంశావళి తెలియఁగలదు. విజయనగర సంస్థానముయొక్క చరిత్రవిషయమై రైస్సుగారు అను శ్వేతముఖులు

బెరిఁగి దట్టంబులై బీరువోక తనర్చి సకల సస్యములు దున్నకయపండుఁ
దలపూవు వాడక తామరతంపరై ప్రజలు నూఱేండ్లును బరిణమింత్రు
మునుల తపములు నిర్విఘ్నముగఁ జెలంగ । నెందుఁ గలిదోష మావంత చెందనీక
క్రతుఫలంబుల సురలయాకండ్లుదీర్చి । ధరణిఁబాలించె నాహేమధన్వనృపతి. ౫౮.

క. ఈలీల సకలధాత్రీ । పాలనమొనరింపుచును విభావసుతనయం
బాలిక యనుబాలిక కుల । పాలికగా నతఁడు సౌఖ్యపరతంత్రుండై. ౫౯.

గీ. పెద్దకాలంబు నడపిన పిదపఁ దనకుఁ । బుత్రలాభంబులేమికిఁ బొగిలి పొగిలి
యొక్కనాఁడు మనంబున నోర్వలేక । పలికె నారాజు పాలికాలలనఁజూచి.

వ. మలయజగంధి యీకరిసమాజము నీహయపంక్తి యీభటా
వలియునుగల్గి నాబ్రతుకు వన్నెకు నెక్కదు పుత్రహీనతన్
గలువలవిందుపొందువెలిగా నుడుపంక్తులు మింట మిన్కనన్
బొలుపరియున్నరాత్రిగతిఁ బూర్వకృతంబది యెట్టిదోకదా. ౬౦.

ఉ. మచ్చికతోడఁ బాలులు కుమారుని నక్కునఁజేర్చి వీధికిన్
వచ్చి సుఖోపలాలనమునన్ మునుమాపులు ముద్దుసేయఁగా
నిచ్చల నిచ్చలుంగని యొకించుకయేనియుఁ బాయ వేకటుల్
ముచ్చటదీఱ నింకమనముం గయికొందుమె యట్టి భాగ్యముల్. ౬౧.

సీ. లోచనానందకల్లోలినీభర్తకుఁ దోయజారాతి పుత్రుండె కాఁడె
శ్రవణహితాలాపరత్నాంకురాళికి రోహణాచలము పుత్రుండె కాఁడె
యమితపాతకపుంజతిమిరమండలికి నఖండదీపంబు పుత్రుండె గాఁడె
సంసారసుఖ మహీజాతసంఘమునకు దోహదసేవ పుత్రుండె కాఁడె
దుఃఖములఁ బాపి ముక్తికిఁద్రోవచూపి । ప్రోవఁజాలినవాఁడు పుత్రుండె కాఁడె
కాన నిహపరసాధనకారణంబు । తల్లిదండ్రుల కాత్మీయతనయుఁడబల. ౬౨.

ఉ. చందురువంటి నెమ్మొగము చక్కటిఁ దూలఁగఁబుట్టు వెండ్రుకల్
గొందలిరాకఁబాదములఁ గీల్కొనఁజేసినయట్టి చిన్నిపైఁ
డందెలు గల్లుగల్లుమన నాడుచు నల్లనచేరవచ్చి నా
ముందఱ నాడ నెన్నఁడొకో ముద్దియ ముద్దుఁగుమారుఁ గాంచుటల్. ౬౩.

గీ. తోయజానన యొకబుద్ధితోఁ జెనాకు । నాదికారణమీశ్వరుం డఖిలమునకుఁ
గాన నద్దేవదేవునికరుణలేక । యీప్సితార్థంబు లేరికి నేలకలుగు. ౬౪.

గీ. నీలకంఠునిశిరసుపై నీళ్లుచల్లి । పత్త్రిరిసుమంత నెవ్వఁడుపూజవైచుఁ
గామధేనువు వానింటిగాడిపసర । మల్లసురశాఖి వానింటిమల్లెచెట్టు. ౬౫.

క. అన్నగరిచిఱుతయేనుఁగు । గున్నలపై నెక్కి నిక్కి కోయఁగవచ్చున్
మిన్నేటిపసిండితామర । లన్నన్ మఱియేమిచెప్ప నందలి కరులన్. ౫౧.

చ. బిసరుహబంధుకొండచఱిఁ బెట్టుటయుండెఁ బయోధినీటిలో
మసలక వైచుటుండె నడుమన్నిలఁబట్టఁగరావు వాగ వె
క్కసములు మాకు నెందుసరిగావుసుమీయని యాడుచుండు సం
తసమున భానురథ్యములఁ దత్పురితుంగతురంగసంఘముల్. ౫౨.

వ. మఱియునప్పురంబు పురందరశిలాశకలనికర నిచితరచితవప్రప్రభాపూరంబులు పుర రాజ పట్టాభిషేచనోచితకచనిచయగళిత కళితోత్పలకందళంబులంబోలి పొల య నికటఘటయంత్రసలిలసంవర్ధితారామస్థలపరితోదార శాలికేదారంబులు సతత సన్నిహితదర్పకకల్పితానల్పకనకమయవేదికలంబోలి మించ నంచితంబై యంగజ హరశరీరంబును నయోధ్యాపురంబునుం బోలి సదారామాభిరామ క్రీడావర్ణ నీయంబై విష్ణువక్షస్థలంబును విమలాపగాజలంబునుంబోలి పద్మాలంకృతంబై నీతి విహారయోగ్యంబయ్యు ననీతివిహారయోగ్యంబై ఖండనవక్రమంబులు శాస్త్రం బులయంద శూన్యగృహంబులు చతురంగఫలకంబులయంద కార్శ్యంబులు కామినీ మధ్యంబులయంద కాని తనయందుఁ బొరయనీకయొప్పునప్పురంబున కధీశ్వరుండు.

సీ. శ్రీసతిసీమంతసిందూరవేదిక కపటారికాసారగంధకరటి
గంభీరగుణకథాకలశపాథోరాశి సాతత్యసత్యవిశ్రమణసీమ
సకలబాంధవకలాపికలాపనీరదం బుదితాఘుధరణిబృద్భిదురపాణి
నిజకీర్తివల్లరీనీరంధ్రదిగ్వృధి కవికుటుంబత్రాణకల్పశాఖి
సజ్జనానూనకరుణారసప్రవర్తి । భూజనాత్యంతసంస్తుత్య పుణ్యమూర్తి
కామినీలోకహృద్వశీకరణపుష్ప । ధన్వుఁ డనఁబొల్చు నాహేమధన్వనృపతి. ౫౪.

మ. అతఁడుత్తుంగతురంగధాటిరభసుండై విద్విషన్మండలీ
నతపాదాంబుజుఁడై యయాతి రఘు మాంధాతృ ప్రభావప్రభా
న్వితుఁడై తాల్చె నశేషభూభరము కంఠేకాలకంఠస్థల
స్థితి సంభావితసంభ్రమభ్రమితుఁడై శేషాహి చెల్లాడఁగన్. ౫౫.

క. కని కరము మోడ్పుపగరం । గనికరమునఁ బ్రోచు లేక కలహించెద నే
నని లోనఁ జలము పూనిన । ననిలో నిజశౌర్యవహ్ని కాహుతిచేయున్. ౫౬.

సీ. కడుపారఁగాఁ బచ్చికలు మేసి తముఁదామె యావులుచేఁపి చన్నవసి పితుకుఁ
దతికాల మొక్కింత తప్పనీక మొగుళ్ళు నెలమూఁడువానల నెలమిఁగురియుఁ

సీ. సౌధచరద్వధూజనదర్పణీభవద్దివ్యలోకస్రవంతీజలంబు
రజతవప్రస్థానుగజచర్మశాటీభవత్పరిఘావారివలయితంబు
శాతమన్యవశిలాస్థగితకాంచిదామ భాసురోపవనాళి పరివృతంబు
పౌరప్రతాపవిభ్రాంతికృత్కుట్టిమస్థల శోణమణిరుచిస్ఫుటితంబు
బహువిధామోదమోదితభసలకలభ । విసరవిసృమరఝుంకారవేణునినద
సరసగాయకగానప్రసంగసౌఖ్య । కరణకరమగు నావంచికాఖ్యపురము. ౪౪.
నీడల్పాఱుపసిండిమేడలపయిన్ నీలాలకల్ పుట్టచెం
డాడం దాఁకిన కందుగాని శశియం దంకంబుగాదంచు వా
దాడన్ వచ్చినయంకకానికిఁ దదీయాశంకతో వీటిపెం
బ్రోడల్ తోడ్కొనిపోయి చూపుదురు తన్నూత్నక్రియాకేళికల్. ౪౫.
ఉ. వారణవారకర్ణపుటవాతకిశోరవిసారసారక
ర్పూరపరాగముల్ నెఱయఁ బో పురవీథులఁ దారతారము
క్తారమణీయమంటపవితానవినిర్గతకాంతివాహినీ
పూరములోపలం గలయఁబొల్చు వినిర్మలవాలుకాకృతిన్. ౪౬.
ఉ. వాడల వాడలన్ మెఱయు వారవధూటుల వక్త్రపద్మసం
క్రీడదనూనవాసనకుఁ గేలిసరోవరపుల్లహల్లక
క్రోడసుగంధిగంధములకుం గలహంబులు చక్కఁబెట్టి చె
ల్లాడఁగఁజేయు సజ్జనక్రియన్ మలయాచలవాతపోతముల్. ౪౭.
ఉ. గబ్బిపిసాళివాలుఁదెలికన్నుల తేటమిటారిచూపులన్
మబ్బుకొనంగఁజేసి విటమానసముల్ దమివెల్లిముంపుచున్
గుబ్బమెఱుంగుఁ జన్నుఁగవ కుంకుమపూఁతల కమ్మతావియా
గుబ్బలుగాఁ జరింపుదురు కొమ్మలు తత్పురమార్గవీథులన్. ౪౮.
చ. అరవిరిబాగుతో నలరులమ్ములతొంగులలేఁతనవ్వులన్
జొరని సరంబులప్పటికిఁ బెంపువహించుటఁజేసి చూపరుల్
గరమనురక్తిమై నిలిచి కైకొని పిమ్మటఁబోయిచూచి యా
సరములుగావు పొమ్మనుచు సారెకుఁ గ్రమ్మఱవత్తు రేమనన్. ౪౯.
ఉ. కాఁకరపండువంటిజిగి గల్గినమేలిపసిండి ధాత్రికిన్
బ్రేఁకము నవ్వెపోసినను వేయియుగంబులు చెల్లు ధాన్యముల్
పోఁకకుఁ బ్రోఁడమ్మినను బోనొకకల్పముపట్టుఁ జాడ్కి నే
రేఁకటి దీఱ వైశ్యపతులిండ్లు గనుంగొన నొప్పునప్పురిన్. ౫౦.

# ప్రథమాశ్వాసము.

సీ. ఏమంత్రిమణి నిజస్వామికార్యక్రియాతత్పరమానసోత్సాహశాలి
యేమంత్రిమణి మిత్రహితబాంధవాశ్రితప్రకరరక్షణకళాప్రౌఢబుద్ధి
యేమంత్రిమణి వచోహేలాతినైర్మల్యశీతలతాధూతశీతరోచి
యేమంత్రిమణి సుధాధామశాంభవధామధాళధళ్యసుతుల్యధవళకీర్తి
యట్టి మంత్రికులోత్తంస మహితనృపతి । పటలమకుటాగ్రఘటితపత్పద్మయుగళ
సకలకర్ణాటరక్షావిచక్షణుండు । దీనసురశాఖి సాళువతిమ్మమంత్రి. 33

గీ. అమ్మహామంత్రి కతనియర్ధాంగలక్ష్మి । సకలపుణ్యాంగనాజన శ్లాఘనీయ
లక్ష్మమాంబకు నుదయించి లలిని మెఱయు। తిరుమలాంబికఁ బెండ్లియై తేజరిల్లె. 3౪

ఉ. చెప్పెడిదేమి నవ్వుచు రచించినమాటలు రాముబాణముల్
దప్పినఁ దప్పఁ డాశ్రితకలాపము ముంగిటనున్న వేలుపుం
దిప్ప వివేకశాలి యువతీజనచిత్తవినూత్నదర్పకుం
డప్పనమంత్రి వానిఁ దరమా నుతియింప నిలింపకోటికిన్. 3౫

శా. నాదిండ్లప్పనిశుభ్రకీర్తు లమృతాంధస్సింధువీచీఘటా
తాదాత్మ్యంబు వహింపఁబోలు నదిగాదా తద్భుజాపీఠికా
ప్రాదుర్భూతపటుప్రతాపసుషమాభర్మాంబుజాతచ్ఛటా
శ్రీదాంపత్యముచూపు నెవ్వఁడు నభస్సీమన్విజృంభించుచున్. 3౬.

క. అప్పనవెట్టక నాదిం । డ్లప్పన చేతికి నొసంగు నభిమతఫలముల్
తెప్పలుగాఁ గోకొమ్మని । యప్పనఁగా నెఱుఁగ రెందు యాచకముఖ్యుల్. 3౭.

క. ఈదృగ్గుణాహికర్ణున । కాదరసల్లపననవకృతాహృతిచాతు
ర్యోదయచక్షుఃకర్ణున । కాదిమవైష్ణవకథానియతకర్ణునకున్. 3౮.

క. కుటిలారిభయదసేనా । ర్భటికిన్ బలశౌర్యనిలయపటికిన్ రాధా
విటమంత్రలిఖితమతిసం । పుటికిన్ సత్రామృతాన్నపోషితజటికిన్. 3౯.

క. దంభేతరమతిగతిసో । హంభావమ్మతికి సంభృతావనిబాహా
స్తంభధృతకుంభినీధర । కుంభీనసజరఠకమఠకుంభీతతికిన్. ౪౦.

క. శ్రీకవితాఘనోద్ఘు। ష్యా(?) కోటినవీనరోమసంఘమిషవస
ల్లోకోత్తరగుణబీజా।స్తోకాంకురనిధికి నానదుగ్ధాంబుధికిన్. ౪౧.

క. శీలవదాళివిధాతకు । సాళువతిమ్మప్రధానజామాతకు ను
ద్వేలస్పర్శనవిజిత । త్రైలోక్యచరాచరప్రదాతకుఁ బ్రీతిన్. ౪౨.

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నాయొనర్పంబూనిన యిమ్మహాప్రబంధంబునకుం
బ్రధానకారణంబగు నావంచిక పురవరంబెట్టిదనిన. ౪3.

శా. నాదిండ్లాన్వయవార్ధిశీతరుచి దానక్షాత్రసంపన్నుఁ డా
శాదంతావళదంతకుంతపటలస్పర్ధాళుసత్కీర్తి నా
నాదేశక్షితిపాలమంత్రికులరత్నం బాశ్రితవ్రాతపీ
డాదాక్షిణ్యనివాసభూమి యన లోకఖ్యాతిమించెన్మహిన్. ౨౫.

గీ. సత్యగుణశీలి యమ్మహాసచివమణికిఁ । గృష్ణమాంబకుఁ గోనమంత్రీశ్వరుండు
భాగ్యసంపన్నుఁ డప్పనప్రభుఁడు గోప । దండనాథుండుఁ బుట్టి రుద్దండలీల. ౨౬.

ఉ. ప్రాపితరాజ్యవైభవనిరాకృతపాకవిరోధియైన యా
గోపనమంత్రి ధర్మధనగోపనపమ్మతి గుప్తిదుర్గల
క్ష్మీపరిపాలనక్రమసమిద్ధభుజాబలశాలి రూపరే
ఖాపరమత్స్యలాంఛనుఁ డయావహకార్యధురంధరుం డిలన్. ౨౭.

సీ. శీతలాకృతిఁ గొంత చెప్పంగఁదగుఁ జంద్రు నెలనెల నుష్ణాంశుఁ గలయఁడేని
వితరణస్థితిఁ గొంత ప్రతివచ్చు మేఘుండు చపలానుషంగంబు సడలెనేని
భోగసంపదఁ గొంత పురుడింపఁదగు నింద్రుఁ (బాకారి) యనుపేరఁ బరఁగఁడేని
సౌందర్యమునఁ గొంత సరివత్తు రాశ్వినేయులు భేషజంబూని యుండరేని
కొంత యెనవచ్చు గాంభీర్యగుణమునందు । నంబుధిస్వామి యొకవేళ నడఁగఁడేని
యనఁగ సర్వగుణఖ్యాతి నతిశయిల్లె । మానధనరాశి గోపనమంత్రివరుఁడు. ౨౮.

క. ఆయనుఁగుందమ్ముఁడు విన । యాయతమతిఁ గొల్వ నప్పనార్యుఁడు నతఁడున్
బాయక యన్యోన్యప్రియు । లై యలరిరి రామలక్ష్మణాకృతులగుచున్. ౨౯.

క. ఆయప్పమంత్రిగుణములు । వేయితెఱంగులఁ జెలంగి వినుతియొనర్పన్
డాయఁగఁ గాకోదరకుల । నాయకునకుఁగాక కవిజనంబుల తరమే. 30.

సీ. నిజకీర్తిజలధి కున్నిద్రగుణస్ఫూర్తి నిత్యపూర్ణేందుగా నిలిపినాఁడు
శరహేతి పరశిరఃక్రమకిరీటాగ్రపీఠములపై వాఁడిఁ బెట్టినాఁడు
ధరదాల్ప హరిదంతదంతిసంతానంబు మూలకు ముట్టఁగాఁ దోలినాఁడు
వాచానిరూఢి గర్వము చూపవచ్చిన శేషాహి నాలుకల్ చీఱినాఁడు
కపటరాజన్యమంత్రిదుర్గర్వభార । తిమిరపటలంబు శేముషీతీవ్రభాను
భానుమాలికచేఁ బటాపంచచేసి । వెలసినాఁడన నప్పన వినుతిఁగాంచె. 3౧.

మ. పలుమా అంబుధరంబుచూపు బహురూపంబంబరాసక్తి శీ
తలభానుండును బొట్టపెంచుటకునై తాల్పుంగళాప్రౌఢి ని
చ్చలు వారింపఁజరించు వారినిధి యాశాబద్ధుఁడై వీరలన్
దిలకింపందగునోటు దాతలని నాదిండ్లప్పనిం జెప్పుచోన్. 3౨.

దశ్వాసుండగు వేల్పుటేనికెనరయై తామించె నేమాని యా
విశ్వామిత్రమునీంద్రు మామకమనోవీథిం బ్రశంసించెదన్. ౧౬.

క. ఆకాశికవంశాంబుధి । రాకాహిమరోచి సచివరత్నము పుణ్య
శ్లోకుఁడు వితరణరేఖా । నాకానోకహము మంత్రి నామనవెలసెన్. ౧౭.

చ. అతనికి సింగమాంబకు మహామహులాశ్రితవజ్రపంజరుల్
సుతులు జనించి రంచితవచోరచనాఫణిభర్త లోకస
మ్మతనుతిమార్గవర్తనుఁడు మాదయమంత్రియు గంగనార్యుఁడున్
గతకలికల్మషుండు చిటిగంగనయు న్నిగమత్రయాకృతిన్. ౧౮.

ఉ. సాళువనారసింహమనుజప్రభు కార్యకళాధురంధరుం
డై లవణాబ్ధివేష్టితధరాధిపదుర్మతమంత్రమంత్రిశుం
డాలవితానకేసరి యనంగ ననంగసమానరూప రే
ఖాలలితాంగుఁ డట్టి చిటిగంగన యొప్పు గుణానుషంగుఁడై. ౧౯.

శా. అంగాధీశకళింగరాజ మగధాధ్యక్షాదిభూభృత్సభా
రంగాభంగవిహారముల్ ఘనశిలాగ్రావస్థలీసంసర
ద్గంగోత్తుంగతరంగనిర్గళితనిధ్వానోద్భటప్రక్రియా
సాంగత్యంబులు చిట్టిగంగవిభు వాచాసంభ్రమారంభముల్. ౨౦.

క. అందగ్రజునకు ధృతిజిత । మందరకుధరునకు మాదమంత్రికి సౌంద
ర్యేందిరయగు నమలాంబకు । నందనులు జనించి రార్యనందితులగుచున్. ౨౧.

శా. ఆరూఢోన్నతి నన్నపార్యుఁడును సింగామాత్యుఁడున్ సర్వవి
ద్యారాజీవభవాకృతిన్ వరదదండాధీశుఁడున్ మంత్రిచూ
డారత్నంబగు మాధవుండు నరిరాడ్గర్వచ్ఛిదాపాదన
శ్రీరామాపరమూర్తి యీతఁడనఁగా శ్రీరామభద్రాఖ్యుఁడున్. ౨౨.

గీ. అందు వరదయమంత్రిసంక్రందనునకు
గోపమాంబకు నుదయించి రాపగేంద్ర
సన్నిభులు తిమ్మనార్యుండుఁ జిన్నతిమ్మ
ఘనుఁడుఁ గొండయమంత్రిపుంగవుఁడు ననఁగ. ౨౩.

ఉ. వారలలోన నగ్రజుఁ డవారితశౌర్యుఁడు తిమ్మమంత్రిమం
దార ముదగ్రదోరసివిదారితదారుణవైరివీరకం
ఠీరవకంఠశోణితఘనీఘనఫేనవిభాసితత్పత
ద్ఘ్ఛారసితాతపత్రరణభూమి యతండొక మంత్రిమాత్రుఁడే. ౨౪.

గీ. సరససంస్కృతపుష్పగుచ్ఛప్రభూత । మగు తెనుంగను సెత్తావి కఖిలదిశలఁ
దరుణపవమానమగు కవిత్రయవిశేష । చతురవాచానిరూఢి కంజలియొనర్చి. ౭.

క. చెప్పఁదగుఁ గవిత రసము । ల్చిప్పిల నప్పప్ప బళిబళీ యన లేదా
యెప్పుడు సేయకయుండుట । యొప్పుసుమీ సుకవి యెంత యుచితజ్ఞుఁడొకో.

శా. గాఢార్థప్రతిపాదనక్రమకళాకౌశల్యముల్లేక వా
చాఢక్కార్భటితోడఁ దామ తము మర్ఘ్యాయంచుఁ గైవారముల్
ప్రౌఢింజేయుచుఁ బ్రాజ్ఞులన్నగుచు గర్వగ్రంథులైయుండు న
మ్మూఢస్వాంతుల మెచ్చకుండుటయ సమ్మోదంబు మాబోంట్లకన్. ౯.

వ. అని యిష్టదేవతాప్రార్థనంబును బురాతనచతురసుకవిప్రశంసనంబును గుకవినిరస
నంబును గావించి యే నొక్క మహాప్రబంధంబు నిర్మింపఁ దలఁచియున్న సమ
యంబున. ౧౦.

సీ. భట్టియుగంధరప్రముఖులకృత్యంబు లొరగులొత్తెడుమంత్రు లొక్కవంక
విక్రమార్కాదగ్గ విక్రమక్రమకళల్ లెక్క చేయని శూరు లొక్కవంక
శేషాహిభాషావిశేషంబు మెచ్చకయుండు విద్వద్బృహస్ప లొక్కవంకఁ
గాళిదాసాదులఁ గవితాప్రగల్భత నొరయు సత్కవివర్య లొక్కవంకఁ
దానమానక్రియానూనగానసరణి । వెలయు తుంబురునారదాదులగుఱించి
యుల్లసంబాడు గాయకులొక్కవంక । మహిమఁ గొలువంగ నప్పనమంత్రివరుఁడు.
పేరోలగ ముండి కవి । త్వారూఢవిశేషగోష్ఠి నాలించుతఱిన్
నారామ్మని ననుఁబిలిచి సు । ధారస మధురోక్తిఁ బలికెఁ దద్దయుఁ బ్రీతిన్. ౧౨.

ఉ. శంకరపాదసేవనవశంవదమానసపంకజాత ని
శ్శంకవచోవిలాస రుచిసారవినిర్జితపూర్ణపూర్ణిమా
శాంక దురక్షరాననభయంకర శౌనకగోత్రపాత్ర య
య్యంకిపురాగ్రహారవిభవాకర మాదయమల్లసత్కవీ. ౧౩.

క. నీవిపుడు చెప్పఁదలఁచిన । భావరసోద్యన్మహాప్రబంధము నాపైఁ
గావింపు మంకితంబుగఁ । గోవిదహృదయప్రమోదగుంభితఫణితిన్. ౧౪.

వ. అని సబహుమానంబుగాఁ గర్పూరతాంబూలానర్ఘ్యమణిమయాంబరాదులొసం
గినం బ్రీతచేతస్కుండనై యంగీకరించి నారచియింపం బూనిన యిమ్మహాప్రబం
ధంబునకు సారఘనసారప్రాయంబగు నాయకునివంశావతారం బభివర్ణించెద. ౧౫.

శా. శశ్వత్తీవ్రతపోమహామహిమచే జంభాసురద్విట్పురీ
విశ్వైశ్వర్యకళాసమృద్ధి సరిగా వేర్వేర నిర్మించి వే

# రాజశేఖరచరిత్రము.

## ప్రథమాశ్వాసము.

శా. శ్రీవక్షోరుహశాతకుంభకలశశ్రీవిభ్రమాపాదన
ప్రావీణ్యస్థితిమించు వేంకటగిరిగ్రావద్వయాగ్రంబునం
దావిర్భూతజనానురాగమునఁ బ్రత్యక్షాకృతింబొల్చు న
ద్దేవోత్తంసుఁడు ప్రోచుఁగాత మననాదిండ్లప్పదండాధిపున్. ౧.

మ. నిజకోటీరవియద్ధునీలహరికానిర్యత్కణశ్రేణి య
ద్రిజపై వాయువశంబునం జెదర నాతీ నీదుకళ్యాణవే
ళ జటాసక్తములైన ప్రాలనుచు లీలంబల్కి నవ్వించు నా
త్రిజగన్నాయకుఁ డేలుఁగాత దయ నాదిండ్లప్పమంత్రీశ్వరున్. ౨.

ఉ. బుద్ధులప్రోడ నాల్గుమొగముల్గలవిశ్రుతమూర్తి తమ్మిపూ
గద్దియమీఁదనుండి త్రిజగంబులు నేలుచునుండు వేలుపుం
బెద్ద వచోవధూటి వలపించిన సర్వగుణైకశాలి యు
ద్యద్దయఁ బ్రోచుఁగాత సుగుణాంబుధిఁ దిమ్మయమంత్రియప్పనిన్. ౩.

శా. ఏదే నొక్కపురంధ్రిగానసుధచే హేలాకరాంభోజవీ
ణాదండం గిగిరించెనా నఖరుచుల్ నర్తింప మ్రోయించు న
య్యాదిబ్రహ్మముఖాగ్రరంగనటి విద్యాబుద్ధిసంసిద్ధి మా
నాదిండ్లప్పని కిచ్చుఁగాత హృదయానందంబు సంధిల్లఁగన్. ౪

చ. ఎలుకలరాచతేజి నెఱయెక్కుడుఁగాఁ డపరంజిపైఁడిని
గ్గులుగలమేని పెన్వడుగు క్రొన్నెలదాలుపుముద్దుపట్టి కొ
మ్ములుగలవేల్పు విఘ్నతరుమూలములం బెకలించు బల్లిదుం
డలగణభర్త యప్పసచివాగ్రణి కీవుత నీప్సితార్థముల్. ౫.

క. ఆకాళిదాసముఖ్య । వ్యాకోచవచోవిలాసులగు నామరభా
షాకవివర్యులకు నమో । వాకం బొనరించి యే నవారితభక్తిన్. ౬.

ి వారి కిచ్చెనఁట. ఈస్వల్ప ఔదార్యమునకై యింగ్లీషు గ్రంథకారులతనిపై సదా
తిరూపమైన వృష్టిఁ జేయుచున్నారు. కాని యివియన్నియు నహల్యాభాయిగారి
ఔదార్యము ముందట తుల్ల కౌదార్యములేయని చెప్పవచ్చును! స్త్రీయయ్యును,
ిల్లజాతియయ్యును, ఇంత సదాచార సంపన్నతను, ఇంతశ్రేష్ఠతను, ఇంత యధికార
ఋను సంపాదించిన యహల్యాభాయిని నారీరత్నమని యేల చెప్పఁగూడదు. ఈమె
్వభావమునందు శాంతతయు, సౌమ్యతయు, విశేషముగా నుండెను. గర్వం బీమెను
ప్పుడును స్పర్శించినదికాదు. కపటమనుమాట యీమె యెఱుఁగనే యెఱుఁగదు;
సంభ మింతైనను ఈమెయందు లేకపోయెను; అసత్యభాషణ మెన్నడును జేసినది
ాదు. దురాచారమను మాటయు, కాలముయొక్క దురుపయోగమన్న మాటయువామె
ప్నమందైనను ఎఱుఁగదు. ఈసాధ్వీమణియొక్క యేయే సద్గుణములను అధిక
ుగా వర్ణించవలయునో నాకుఁ దెలియకున్నది. సర్వ సద్గుణములకు వాసస్థానమైన
యహల్యాభాయియం దీసద్గుణమధికముగా నుండెననియు నీసద్గుణమల్పముగా నుండె
నియుఁ జెప్పుటకు వీలులేదు.

ఈవర్ణనయంతయు నతిశయోక్తియని కొంద అనుకొనవచ్చును. అతిశయో
తోఁ గావ్యమును నింపుట మన దేశములోని కవులకు స్వాభావిక ధర్మమైనందున
నుకొనుట యొక యాశ్చర్యముగాదు. కాని నేను వర్ణించిన దానిలో నతిశయోక్తి
మియులేదనియు, సత్యమే నిండియున్నదనియుఁ జూపుటకుఁబరదేశీయుల గ్రంథము
ని ప్రమాణముల నిచ్చెదను. మాల్కము దొరవారు తమయితిహాసమునందిట్లు వ్రాసి
ఁడు. ,,అహల్యాభాయితో వైరముఁ జేయుటయు, పనివచ్చినప్పు డామెకు సహా
ుము చేయకపోవుటయు గోహత్యతో సమానములైన పాపములని సకలమహారాష్ట్ర
జులు దలఁచుచుండిరి.'' ,,సకల జనులును ఆమెయందు సమానముగాఁ బూజ్య
ము నుంచుచుండిరి. పేష్వా రామె నెట్లు సన్మానించుచుండిరో యటులనే,
దరాబాదు నైజామువారును, మైసూరులోని టిప్పు సుల్తానును సన్మానించు
ి. హిందువులవలెనే తురుష్కులును ఈమె దీర్ఘాయువు గావలెననియు నీమె
ాజ్యము వృద్ధిఁజెందవలెననియు నీశ్వరుని బ్రార్థించుచుండిరి.'' ,, స్త్రీయయ్యునుఈమె
ందు దురభిమానములేక యుండెను. స్వధర్మమునం దీమెకు విశేషముగా మూఢభక్తి
ున్నను, పరధర్మీయులను బాధపెట్టవలయునన్న యిచ్ఛ యీమెకు లేకపోయెను.
ర్మము నందును, పరమార్థ విచారమందును ఆమె సదా నిమగ్నురాలై యున్నను,
ప్రజాకళ్యాణము విషయమై యెన్నడును దుర్లక్ష్యముచేసినదికాదు. అత్యంత దక్షత
తోను, కర్తృత్వశక్తితోను, ఆమెరాజ్యమునడిపెను.

క్షేమదాసను నొకసాహుకారీమెరాజ్యమున, నపుత్రకుఁడై చనిపోయెను. కమాశీ
రను అధికారి యీసాహుకారు భార్యను లంచమడిగెను. ఆమె లంచమీయనం
నా యధికారి ‘నీధనమంతయు జప్తుచేసెద’ నని యామెను భయపెట్టెను. ఈసం
తెలిసినతోడనే యహల్యాభాయి యాయధికారిని అధికారమునుండి తొలఁగించె
క్షేమదాసుభార్యకు దత్తపుత్రుని దీసికొనుట కనుజ్ఞయొసఁగెను. అత్యుగ్రశాసన
న్యాయబుద్ధి, భూతదయమొదలైన పరస్పరవిరుద్ధాభాసంబులైన సద్గుణంబులను గ్ర
చుట రాజుల కత్యావశ్యకంబని వేరుగఁజెప్పవలెనా?

ఆమె స్వభావము—ఇదివఱకు వ్రాసిన వర్ణనవలన నీమె స్వభావమిట్టిదని స
ముగా తేటపడును. కాని యొకరెండు గుణములు వర్ణించుట యిదివఱకుఁ బడన
నిప్పుడు వర్ణించెద. స్త్రీలు సాధారణముగా స్తోత్రప్రియలు. ఈదుర్గుణము
యందే యుండుననికాదు. సామాన్యముగా సర్వజనులును స్తోత్రప్రియులే. అహ
భాయిగారియం దీదోషము లేశమైనను లేకయుండెను. ఇందుకుఁ గొన్ని నిదర్శన
గలవు. ఒకానొక సమయమునం దొక కవి యీమెపై నొక కావ్యమువ్రాసి
మతిఁ జెందుటకై యాకావ్యమును దీసికొని యహల్యాభాయి వద్దికి వెళ్ళెను.
డామె యాకావ్యమును నదిలోఁ బడవైచి యాకవితో నిట్లనియె. ‘‘ఓకవివ
అల్పజ్ఞురాల నగునన్ను స్తుతించినందున లాభమేమి? సర్వజ్ఞుఁడైన యీశ్వరుని
చుమా.’’ ఇట్లుచెప్పి యతనిని పంపివేసెను! ఈమెకుఁ బరధనమునం దాశలేకుం
స్థాపించెడి రెండు ఉదాహరణము లిదివఱకే యియ్యఁబడినవి. ఇంకొక యుద
ణము వినుఁడు. తాపీదాసు బనారసుదాసులన నిద్దఱన్నదమ్ములు పుత్రులులేకయే
ప్రాణులైరి. వారికి నాలుగులక్షల రూపాయీల సొత్తుండెను. తాపీదాసుని
యగు మహేశ్వరి యహల్యాభాయిగారి వద్దికివచ్చి ‘‘అమ్మా! తమరాజ్యము నం
తమ యనుగ్రహమువలన నాభర్తయు, మఱదియు సంపాదించినట్టి యీయైశ్వ
తనుదే. కనుక దీనిని స్వీకరింపుఁడు’’ అని పలికెను. అప్పు డహల్యాభాయి
శ్వరిని జూచి యిట్లనియె ‘‘నీభర్తయొక్కయు, మఱదియొక్కయు ధనము నీ
నాదిగాదు. నీకక్కఱలేని యెడల నీపెనిమిటి పేరుండు నటుల నేమైన గొప్ప
మీధనముతోఁ జేయుము.’’ ఆమాటవిని మహేశ్వరి పెనిమిటిపేరట గొప్ప దేవ
మును, ఏటివద్ద ఘట్టమునుగట్టించెనఁట. ఇట్లింటికివచ్చు ధనమును నిరపేక్ష బు
ద్రిప్పిన ధన్యాత్మురాలి నెంతకొనియాడినను కొఱఁతయే. ద్వాపర యుగము
యుధిష్ఠిరుని నిస్పృహతను గుఱించి యొక కథచెప్పెదరు. ఆర్కాటు పట్టణ
జయించినప్పుడు, క్లైవను ఇంగ్లీషు సైన్యాధిపతి, తనవద్ద దాచనిచ్చిన సొమ్ము

లకుఁ బ్రాణాంతశిక్షవిధించెను. తిండికిలేదని బందిపోటులలోఁ జేరువారికి నామెయుప
జీవనమునకు సాధనములఁ జూపుచుండెను. వారికి బంజరుభూములను బీళ్లను ఊరక
యిచ్చి దున్నుకొని బ్రతుకుఁడని చెప్పెను. ఇఁక నెన్నఁడును బందిపోటులలోఁ గూడ
మని వారిచే బాసచేయించుకొనును. వారు వచనమును తప్పినయెడల వారికిఘోరశిక్ష
విధించును. కనుక నామె రాజ్యమునందు నన్యాయముచేయుటకై లోకులు భయపడు
చుండిరి. పెక్కులేల. ఒకానొకసమయమునఁ దుకోజీ సైన్యసమేతుండైయుండినప్పు
డేదో యొకతప్పుచేసెనఁట. ఈమాటవినఁగానే యహల్యాభాయి యది నిజమాయని
విచారించి, నిజమని తెలిసికొని, “రాజధానియందు సైన్యముతో మీరుండిన యెడలఁ
బ్రజలకు మిగులబాధగలుగును; గనుక నిందూరువదలి మీరుసైన్యము నింకొకచోటికిఁ
దీసికొనిపొండు” అని తుకోజీని ఆజ్ఞాపించెను. ఈయాజ్ఞ యతఁడు శిరసావహించి
తన తప్పునకు క్షమాపణ యడుగుకొనెను. తుకోజీరావుచేసిన యపరాధ మేమనఁగా—
ఇందూరిపట్టణములోని దేవీచందను గొప్పసాహుకారు, అపుత్రకుఁడై మృతిఁజెందెను.
అతని ధనమునకు వారసుదారుఁ డెవఁడును లేనందువలన నతని సొత్తంతయు తుకోజీ
జప్తుచేసి సర్కారు బొక్కసములోనికిఁ జేర్చెను. ఈసంగతి యహల్యాభాయిగారికిఁ
...సినతోడనే యామె దేవీచందుభార్యను బిలిపించి, యామెమగని సొత్తంతయు
మెకప్పగించి కుమారునిబెంచుకొని సొత్తుననుభవించుమని చెప్పెను! ఆహా! ఏమి
యీయామె యౌదార్యమును, న్యాయబుద్ధియు! ఆమె రాజ్యమునందున్న మాండలికరాజు
లనేకులామెకుఁ గప్పములనిచ్చుచుండిరి. కాని యీయామె స్త్రీయైనను, విధవయైనను,
ఈమెనుధిక్కరించు నంతధైర్య మెవరికిని లేకపోయెను. ఈమె యుగ్రశాసనమును
జూచి యీయామెకుఁ ద్వరగా కప్పమియ్యనియెడల నీమె యేమిచేయు నన్నవిచార మెవరి
కినివచ్చినదికాదు. ఒకసారి ఉదేపూరుయొక్క రాణా యీయామె నివారించిన వినక రామ
పురాయను గ్రామమును దీసికొనుటకు సిద్ధుఁడయ్యెను. ఈసమయమున తుకాజీరావు
దక్షిణమున యుద్ధముఁ జేయుచుండెను; గాన అహల్యాభాయివద్ద నంతగా సైన్యములేక
పోయెను. ఐనను భయపడక అహల్యాభాయి, కొంతసైన్యంబిచ్చి శరీఫభాయీ యను
...నిని ఉదేపూరురాణాపైకిఁ బంపెను. అప్పుడారాణా పరాభవమునుబొంది యహ
భాయికి శరణుచొచ్చెను. ఆమె యతనినిక్షమించెను. ముప్పదిసంవత్సరములవఱకు
...మె రాజ్యముఁ జేసెను; గాని అంతకాల మీయామెతో నెవరును తగవులాడినవారు కారు.
మహాదజీశిందావంటి రాజ్యకుశలుఁడును, ఘనశూరుఁడును ఈమెను సదాసన్మానించు
చుండెను. స్వరాజ్యమునందేమి, పరరాజ్యమునందేమి యీయామెకు బహుమాన్యతయుం
డెను. ఈమె రాజ్యములోని యధికారులందఱును ఈమెకుఁ జాలభయపడుచుండిరి.

బముగనెంచి, స్వబాలకులయందలి యనురాగమును తగ్గించి విశ్వములోని సమస్త ప్రాణికోట్లను తన బాలకులుగానే గ్రహించి, ఆత్మవిషయక దుఃఖమున కేడ్వక విశ్వవిషయక దుఃఖమునకై యశ్రుబిందువులురాల్చుచు, జగమువలనఁ దమకుఁగలిగెడి మానావమానములను లక్ష్యపెట్టక యీజగత్తు యొక్క హితార్థమే జన్మమువ్యయపరచు విశ్వకుటుంబులైన మహాత్ములలోనిది యహల్యాభాయియైనందున నామె శూద్రులకు, చండాలులకు, పశువులకు, పక్షులకు సదాహితమే చేయుచుండెను! మృతిఁజెందిన పుత్రాదులకొఱకు దుఃఖముగలిగినపుడామె తనకుఁదానే యిట్లుపదేశించుకొనును. ''చనిపోయిన కుమారుఁ డొక్కఁడేగాక, నీదుఃఖమునకు, నీయుద్వేగమునకు, నీప్రేమకు, నీచింతకుఁబాత్రులైన సుతసంఘ మీవిశ్వమునం దసంఖ్యముగలదు. ఈజగమునం దెందరి దుఃఖమును నివారించిన, నెందరిని సుఖులనుజేసిన, నెందరినిలాలించిన, నెందరిని పాలించిన వారందరు నీకుఁగుమారులే. కనుక నీవువ్యక్తివిషయమైన శోకమును విడువుము. ఇటులుచేసిన దుఃఖితులదుఃఖమును బంచుకొనుటకు, సుఖులసుఖమును వృద్ధిఁజేయుటకు ననంతస్థలము లెల్లప్పుడును దొరుకును.'' ఇట్లుయోచించి యహల్యాభాయి విశ్వముయొక్క దుఃఖమును మాన్పుటయందు నాత్మదుఃఖమును మఱచుచుండెను. అనేకాన్నసత్రములను స్థాపించి ప్రతిదినమును సర్వజాతులవారికి న[illegible] ముగా నన్నదానముచేయుచుండెను. కాఁపువారు పక్షులను పొలములలోనికి [illegible] య్యక తాఱ్ఱరువ్వెదరనిచూచి, కరుణించి, తనడబ్బుపెట్టి పండినపొలములుకొని పక్షులకొఱకు విడుచుచుండెను! కాఁపులు తమయెడ్లను బహుబాధపెట్టెదరనిచూచి మిక్కిలి జాలిపడి, యహల్యాభాయిచే నియమించిన సేవకులు, కాపులు దున్నునప్పుడు, వారి నాగళ్లనుఆపి, యెడ్లనువిప్పి వానికిమేతయు నీళ్ళనుబెట్టుచుండిరి. మల్హారరావుగారు మరణముఁజెందినప్పుడు నాలుగుకోట్లరూపాయలు భాండాగారమునందుండెను. ఇదియునుగాక యహల్యాభాయిగారి సొంతవ్యయమునకై నాలుగులక్షల యగ్రహారము విడిగానుండెను. ఈధనమంతయు నేర్పుతో నహల్యాభాయి యిట్టిధర్మకృత్యములకై వ్యయపరచుచుండెను.

ఆమెయుగ్రశాసనము—అహల్యాభాయి మహాధార్మికయు, సర్వ భూతములయందు దయగలదియు నయినప్పటికి, నామెయుగ్రశాసనగానుండెను. ఆమె[illegible] బుద్ధియు, సత్యపరాయణతయు బహుఉగ్రముగానుండినవి. తనసేవకులలో నెవ్వరైననొక తప్పుచేసినయెడల దయదలఁపక ఘోరశిక్షవిధింపుచుండెను. ఆమె రాజ్యమునందు నర్మదానదీతీరమునందలి గొండువారు ప్రజలకు నపాయముఁ జేయుచుండిరి. వారికి నామె మొదట తిన్నగా బుద్ధిచెప్పెనుగాని వారు విననందున వారలలో ననేకు

ను మాంసమును దిన్నదికాదు. భోజనానంతరము కొద్దిగా వామకుక్షిచేసి, రెండు గంటలకు రాజసభకువెళ్ళును. అచ్చటికివెళ్ళి వసూలుమొదలైన లెక్కలు స్వయముగాఁ జూచి, ప్రజల కలహములనుబాపి సూర్యాస్తమయమువఱకు నింటికివచ్చును. సాయంకాలము మరల దేవపూజఁజేసి, రాజ్యసంబంధమైన మిగిలిన కార్యములను జక్కపరచి రాత్రిరమారమి పదునొకొండుగంటలకామె నిదురించుచుండెను. అబాధితముగా నిట్టిక్రమము ఆమె మరణకాలమువఱకును జరుగుచుండెను. పండుగలు, ఉపవాసములు, వ్రతములు మొదలైన విశేషదినములు వచ్చినప్పుడుమాత్రము, అహల్యాభాయి దినమంతయు వ్రతములోనే గడుపుచుండెను. సకల నియమములు కేవలబ్రాహ్మణ స్త్రీవలె జరుపుచుండెను. ఆమె రంగుబట్టల నెన్నడును కట్టినదికాదు. ఎల్లప్పుడును స్వచ్ఛమైన తెల్లవస్త్రము నే ధరించుచుండెను. పతిమరణానంతరము భూషణముల నెన్నడును ధరించినదికాదు. హిందూశాస్త్రమునందుఁగల వైధవ్యధర్మముల నన్నిఁటిని దప్పక పాలించుచుండెను. ఇట్టి నియమములన్నియు రమారమి నలువది (40) సంవత్సరములు తప్పక నడిపెను.

ఆమెదానధర్మములు—అహల్యాభాయిగారి కీర్తి యీ దేశమునంతను వ్యాపించుటకు ముఖ్యకారణ మామె ధర్మబుద్ధియే. ఆమె నామము వినఁగానే యమితానందభరితులై మహారాష్ట్రులందఱు ఆమె కనేకాశీర్వచనముల నిచ్చుచున్నారు; ఈమె సామాన్యమైన మానవకోటిలోనిదైనను ఈమెను 'దేవి అహల్యా' యన్న నామముతో సంబోధించుచున్నారు. ఇందుకుఁగారణ మామెధర్మబుద్ధియే. ఈమెను స్తుతియించుట పావనకారకమనియు, నీమెను దలంచినందువలన పాపములు నాశమగుననియు, ననేకహారాష్ట్రియులు దలంచుదురు. ఇందున కీమె ధర్మబుద్ధియే కారణము. ఈమెచిహ్నమైననులేని క్షేత్రమేదియు నీభరతఖండమునందు లేదనిచెప్పవచ్చును. భరతఖండము శములయొక్కయు, తీర్థములయొక్కయు పుట్టిన యిల్లు. ముప్పదిమూడుకోట్లలను బూజించెడి హిందువులదేశమునం దసంఖ్యక్షేత్రములుండుట యొక విశేషము కాదు. ఈక్షేత్రములలో నహల్యాభాయి శాశ్వతదానములను జేసియున్నది. ఆమె కీర్తివిస్తరించినది. క్రొత్తదేవాలయములఁగట్టించుట, జీర్ణదేవాలయముల టు, అన్నసత్రములువేయించుట, దేవతలకు శాశ్వతగంగాభిషేకము జరుగునట్లు బందోబస్తుచేయుట మొదలైన, యామెనమ్మిన ధర్మకృత్యము లనేకములు చేసినది. క్షేత్రములలో నీమెపేరిట ధర్మకృత్యము లనేకముగా జరుగుచున్నవి. కేవలము క్షేత్రబ్రాహ్మణులకే యామె దానము చేయుచుండినదికాదు. 'ఆత్మ' యను శబ్దమును విడిచి 'విశ్వము' ను శబ్దమును ధరించి, స్వకుటుంబమును మఱచి, విశ్వమునే కుటుం

ఓడిపోయిన పక్షమున మీకుతలవంపులు కాఁగలవు. మీరుగెలిచినను, స్త్రీనినోడించి నవిన యపకీర్తియేగాని, మీకుఁగలుగు లాభములేదు.'' ఇట్లు వర్తమానమువిని, రాఘో బా సిగ్గుపడి, అపజయము గలుగునేమోయని తలఁచి యహల్యాభాయి గారిని పుత్రమ రణమునకై యాదరించుటకు వచ్చుచున్నానేగాని, రాజ్యమును దీసికొనుటకువచ్చుచుండ లేదని వర్తమానముచేసి, సైన్యమంతయు వెనుకనేయుంచి, పరిమితజనులతో నిందూరుకి వెళ్ళి, యహల్యాభాయినిసాదరించి పూనాకువెళ్ళెను. ఈప్రకారమహల్యాభాయి, భర్త శ్వశుర పుత్ర మరణశోకమువలన మిక్కిలి చింతపాలైయుండియుఁ దనదుఃఖమునడఁచి యనేకోపాయముల నాలోచించి రాఘోబావంటియసమాన శూరుని సహితము ఏవి యపాయము చేయక వెళ్ళునటులు చేయుటవలన నామెశౌర్య ధైర్యసాహసాది గుణ ము లసమానములైనవియని చెప్పుటకు సందేహములేదు.

ఇట్లురాజ్యమునకు సంపూర్ణాధికారము ప్రాప్తమైన తరువాత ౧౭౬౫ వ సంవ త్సరమునుండి ౧౭౯౫ వ సంవత్సరమువఱకు, ముప్పది సంవత్సరము లహల్యాభాయి రాజ్యముచేసెను. ఈముప్పది సంవత్సరములలోనే యహల్యాభాయి ఆచంద్రార్క ముగా శాశ్వతముగానుండు కీర్తినిసంపాదించుకొనెను. ఆమె తనకుదూరపుబాంధవు డగు తుకోజీరావను వానిని తనమంత్రిగా నేర్పరచుకొనెను. దండెత్తిపోవుట, సైన ములనుగూర్చుట, రాజ్యమునుచోరభయమునుండి కాపాడుట మొదలైన యుద్ధసంబం మైన పనులన్నియు నితఁడు చూచుచుండెను. రాజ్యములోని కడమసంగతులన్నియ నహల్యాభాయిగారు చూచుచుండిరి. తుకోజీ, యహల్యాభాయిగారిని సొంతత వలెఁ జూచుచుండెను. అహల్యాభాయిగారును అతనియం దధికవిశ్వాసము గలి వర్తింపుచుండిరి. ముప్పదిసంవత్సరములవఱ కిద్దరును రాజ్యముచేసిరి; గాని యం కాలములో నొకనాడైనను, తుకోజీ యహల్యాభాయిగారి యాజ్ఞను ఉల్లంఘిం వాఁడుకాఁడు; అహల్యాభాయియు నతనిని యొకమాటయైనను అనినదికాదు.

అహల్యాభాయిదినచర్య—ఈమెయత్యంత నియమితముగాఁ బనులఁజేయు డెను. సోమరితనము అనుమాట యామె స్వప్నమునందైనను లేకపోయెను. ప్రతికార్యమును, నియమించుకొనిన సమయమునకే తప్పక చేయుచుండెను; నామెదలఁచిన పనులన్నియుఁ దప్పక సిద్ధించుచుండెను. ప్రతిదినము సూర్ మునకుఁ బూర్వమె నిదురమేల్కొని, నిత్యకర్మలను నిర్వర్తించుకొని, స్నానమాచరి సొంతముగా దేవతార్చనముఁ జేయును. పిదపఁ బురాణశ్రవణముచేసి, బ్రాహ్మణు కును, బీదలకును దానధర్మముచేయుచుండెను. తరువాత భోజనముఁజేయును. ఈ జాతియందు మాంసాహారముచేయుటకు నభ్యంతరము లేకపోయినను, ఈమెమాత్ర మెన

మును మాంసమును దిన్నదికాదు. భోజనానంతరము కొద్దిగా వామకుక్షిచేసి, రెండు గంటలకు రాజసభకువెళ్ళును. అచ్చటికివెళ్ళి వసూలుమొదలైన లెక్కలు స్వయముగాం జూచి, ప్రజల కలహములనుబాపి సూర్యాస్తమయమువఱకు నింటికివచ్చును. సాయంకాలము మరల దేవపూజఁజేసి, రాజ్యసంబంధమైన మిగిలిన కార్యములను జక్కపరచి రాత్రిరమారమి పదునొకొండుగంటలకామె నిదురించుచుండెను. అబాధితముగా నిట్టి క్రమము ఆమె మరణకాలమువఱకును జరుగుచుండెను. పండుగలు, ఉపవాసములు, వ్రతములు మొదలైన విశేషదినములు వచ్చినప్పుడుమాత్రము, అహల్యాభాయి దినమంతయు వ్రతములోనే గడుపుచుండెను. సకల నియమములు కేవలబ్రాహ్మణ స్త్రీవలె జరుపుచుండెను. ఆమె రంగుబట్టల నెన్నడును కట్టినదికాదు. ఎల్లప్పుడును స్వచ్ఛమైన తెల్లవస్త్రమునే ధరించుచుండెను. పతిమరణానంతరము భూషణముల నెన్నడును ధరించినదికాదు. హిందూశాస్త్రమునందుఁగల వైధవ్యధర్మముల నన్నిఁటిని దప్పకపాలించుచుండెను. ఇట్టి నియమములన్నియు రమారమి నలువది (40) సంవత్సరములు తప్పకనడిపెను.

<u>ఆమెదానధర్మములు</u>—అహల్యాభాయిగారి కీర్తి యీ దేశమునంతను వ్యాపిం ముఖ్యకారణ మామె ధర్మబుద్ధియే. ఆమె నామము వినఁగానే యమితానంద -లై మహారాష్ట్రిలందఱు ఆమె కనేకాశీర్వచనముల నిచ్చుచున్నారు; ఈమె సామాన్యమైన మానవకోటిలోనిదైనను ఈమెను 'దేవి అహల్యా' యన్న నామముతో సంబోధించుచున్నారు. ఇందుకుఁగారణ మామెధర్మబుద్ధియే. ఈమెను స్తుతియించుట పావనకారకమనియు, నీమెను దలంచినందువలన పాపములు నాశమగుననియు, ననేక హారాష్ట్రీయులు దలంచుదురు. ఇందున కీమె ధర్మబుద్ధియే కారణము. ఈమెచిహ్నమైననులేని క్షేత్రమేదియు నీభరతఖండమునందు లేదనిచెప్పవచ్చును. భరతఖండము ${}$ములయొక్కయు, తీర్థములయొక్కయు పుట్టిన యిల్లు. ముప్పదిమూడుకోట్ల లను బూజించెడి హిందువులదేశమునం దసంఖ్యక్షేత్రములుండుట యొక వి-ి ాదు. ఈక్షేత్రములలో నహల్యాభాయి శాశ్వతదానములను జేసియున్నది. ౹మె కీర్తివిస్తరించినది. క్రొత్తదేవాలయములఁగట్టించుట, జీర్ణదేవాలయముల ుట, అన్నసత్రములువేయించుట, దేవతలకు శాశ్వతగంగాభిషేకము జరుగునట్లు బందోబస్తుచేయుట మొదలైన, యామెనమ్మిన ధర్మకృత్యము లనేకములు చేసినది. క్షేత్రములలో నీమెపేరిట ధర్మకృత్యము లనేకముగా జరుగుచున్నవి. కేవలము క్షేత్రబ్రాహ్మణులకే యామె దానము చేయుచుండినదికాదు. 'ఆత్మ' యను శబ్దమును విడిచి 'విశ్వమ' ను శబ్దమును ధరించి, స్వకుటుంబమును మఱచి, విశ్వమునే కుటుం

ఓడిపోయిన పక్షమున మీకుతలవంపులు కాఁగలవు. మీరు గెలిచినను, స్త్రీనినోడించె ననిన యపకీర్తియేగాని, మీకుఁగలుగు లాభములేదు.'' ఇట్లు వర్తమానమువిని, రాఘోబా సిగ్గుపడి, అపజయము గలుగునేమోయని తలఁచి యహల్యాభాయి గారిని పుత్రమరణమునకై యాదరించుటకు వచ్చుచున్నానేగాని, రాజ్యమును దీసికొనుటకువచ్చుచుండలేదని వర్తమానముచేసి, సైన్యమంతయు వెనుక నేయుంచి, పరిమితజనులతో నిందూరుకు వెళ్ళి, యహల్యాభాయిని నాదరించి పూనాకు వెళ్ళెను. ఈప్రకారమహల్యాభాయి, భర్తృశ్వశుర పుత్ర మరణశోకమువలన మిక్కిలి చింతపాలైయుండియుఁ దనదుఃఖమునడఁచి, యనేకోపాయముల నాలోచించి రాఘోబావంటియసమాన శూరుని సహితము ఏమియుపాయము చేయక వెళ్ళునటులు చేయుటవలన నావిశౌర్య ధైర్యసాహసాది గుణములసమానములైనవియని చెప్పుటకు సందేహములేదు.

ఇట్లు రాజ్యమునకు సంపూర్ణాధికారము ప్రాప్తమైన తరువాత ౧౭౬౫ వ సంవత్సరమునుండి ౧౭౯౫ వ సంవత్సరమువఱకు, ముప్పది సంవత్సరము లహల్యాభాయి రాజ్యముచేసెను. ఈముప్పది సంవత్సరములలోనే యహల్యాభాయి ఆచంద్రార్కముగా శాశ్వతముగానుండు కీర్తినిసంపాదించుకొనెను. ఆమె తనకుదూర బాంధవుఁడగు తుకోజీరావను వానిని తనమంత్రిగా నేర్పరచుకొనెను. దండెత్తిపోవుట ములనుగూర్చుట, రాజ్యమునుచోరభయమునుండి కాపాడుట మొదలైన యుద్ధమైన పనులన్నియు నితఁడు చూచుచుండెను. రాజ్యములోని కడమసంగతులన్నియు నహల్యాభాయిగారు చూచుచుండిరి. తుకోజీ, యహల్యాభాయిగారిని సొంతతల్లి వలెఁ జూచుచుండెను. అహల్యాభాయిగారును అతనియం దధికవిశ్వాసము గలిగి వర్తింపుచుండిరి. ముప్పదిసంవత్సరములవఱ కిద్దరును రాజ్యముచేసిరి; గాని యంత కాలములో నొకనాడైనను, తుకోజీ యహల్యాభాయిగారి యాజ్ఞను ఉల్లంఘిం వాఁడుకాఁడు; అహల్యాభాయియు నతనిని యొకమాటయైనను అనినదికాదు.

అహల్యాభాయిదినచర్య—ఈమెయత్యంత నియమితముగాఁ బనులఁ జేయు డెను. సోమరితనము అనుమాట యామె స్వప్నమునందైనను లేకపోయెను. ప్రతికార్యమును, నియమించుకొనిన సమయమునకే తప్పక చేయుచుండెను; నామెదలఁచిన పనులన్నియుఁ దప్పక సిద్ధించుచుండెను. ప్రతిదినము సూర్యో మునకుఁ బూర్వమె నిదురమేల్కొని, నిత్యకర్మలను నిర్వర్తించుకొని, స్నానసమార్జను సొంతముగా దేవతార్చనముఁ జేయును. పిదపఁ బురాణశ్రవణముచేసి, బ్రాహ్మణులకును, బీదలకును దానధర్మముచేయుచుండెను. తరువాత భోజనముఁ జేయును. ఈమె జాతియందు మాంసాహారముచేయుటకు నభ్యంతరము లేకపోయినను, ఈమెమాత్ర మెన్న

గుప్తముగానిట్లువ్రాసిపంపెను. ,,కైలాస
క్, దాభాడే మొదలగు రాజులకందఱకును
సులగు మల్హారరావు సుబేదారుగారు శ్రీమంతులకొఱకు (శ్రీమంతులని పేష్వాలకు
ఁదు) ననేక కష్టముల ననుభవించి వారి రాజ్యమును స్థిరపరచిరి. అట్టి సేవకునిమరణా
ంతర మతని వంశస్థులమగు మమ్ములను రక్షించి మాచే సేవచేయించుకొనుట శ్రీమంతు
ల ధర్మము. అటులుసేయక వారు మావద్దఁగల యల్పధనమున కాశపడి, మారాజ్య
ును గొనుటకు వచ్చుచున్నారు. నేఁడు మారాజ్యముపై దండెత్తి వచ్చినటుల రేపు
ూరాజ్యముపైకి రాఁగలరు. కనుక నాకు సహాయముగా మీరు సైన్యములను బంప
వలెను." ఇట్టిమె యుత్తరములు పంపఁగానే సంస్థానాధి పతులందఱు తమ సైన్య
ముల నామెకు సహాయముగాఁబంపి, తాము సహాయమునకు వచ్చెదమని వాగ్దాన
ములు చేసిరి. ఇంతలో నహల్యాభాయి మాధవరావు పేష్వావద్దికి రాఘోబా దురుద్దేశ
ములను దెలుపుటకయి యొక చారుని బంపెను. అందుపై నాతఁడు ,,నీరాజ్యమును
గుఱించి యెవ్వరేని పాపబుద్ధిదలఁచిన యెడల వారినితప్పక దండింపుము" అని ప్రత్యు
త్తరముఁ బంపెను. తరువాత శత్రువుల మనమున భయంబుఁ బుట్టించుటకునై యహల్యా
భాయి యొక గొప్పరాజసభ చేసి యందున దానిట్లు భాషించెను. ,,నేను అబలనని
దలఁపవలదు. నేను భుజముపై బొంగుపెట్టుకొని (అనఁగా శస్త్రముఁ బుచ్చుకొనక యొక
చిన్నకట్టెను దీసికొని యనియర్థము) యుద్ధమునకు బయలుదేరిన శత్రుమున శ్రీమంతుల
రాజ్యశ్రీకి మోసమురాక మానదు. ఈరాజ్యమును మీపూర్వులఖండ శౌర్యముచే
సంపాదించిరేగాని, యాటపాటలవలన సంపాదించలేదు. కనుకఁ బ్రభువులగువారు
మావలన యోగ్యమైన సేవ చేయించుకొనవలయునేగాని, యాశగొట్టు బ్రాహ్మణులు
(అనఁగా పేష్వాలు) ధనాశచే మారాజ్యమును దీసికొనియెదమనిన అటుల గానేరదని
వారు దృఢముగా నెఱుఁగవలయును!" ఆహా! ఏమి యీయుగ్రమైన స్వాభిమానము
గల క్షాత్రతేజపు పలుకులు! మహారాష్ట్రభాషయందీపలుకులు బహు వీరరస పూరి
తములై యున్నవి. కాని యంత వీరరసముతో నాంధ్రమునందు భాషాంతరీకరించు
టకు వీలులేదని చింతిల్ల వలసియున్నది. ఈవాక్యములు కొద్ది దినములలోనే దేశ
మంతయు వ్యాపించి, రాఘోబా దాదాగారికిని శ్రుతములయ్యెను. కాని గంగాధర
పంతుగారి ప్రోత్సాహమువలన రాఘోబాగారీమాటలను లక్ష్యపెట్టిన వారుకారు.
ఇట్లు రాఘోబా యేఁబదివేల సైన్యముతోఁ దన రాజ్యమును సమీపించినాఁడని విని
యహల్యాభాయి యతని కిట్లు వర్తమానముచేసెను. ,,స్త్రీతో యుద్ధముఁ జేయుట
ధర్మముగాదు. అందువలన మీకపకీర్తియేగాని కీర్తి గలుగనేరదు. మీతో యుద్ధముఁ
జేయుటకై నేనును గొప్పసైన్యమును సిద్ధముచేసి యుంచినాను. ఈయుద్ధమందు మీరు

గూర్చుండియున్న హాట్టునుజూచి యింటివారందఱును ,,మనవాట్టు పిచ్చివానివలె నెట్లు చూచుచున్నాఁడో చూచితిరా" యని హేళనసేయ నారంభించిరి; గాని వాట్టు మాత్రము తన పట్టువదలక, చిరకాలము పరిశ్రమచేసి, యీ యావిరి యంత్రముం గని పెట్టి కీర్తిప్రతిష్ఠలంగాంచెను. తనకంటఁబడిన యద్భుతము నామూలాగ్రముగఁ బరిశీ ంచి, పట్టుదలతోఁ బాటుపడుటచే నొక్క బీదబాలుఁడు సహితము ప్రపంచము ంతను స్వర్గతుల్యముగా మార్చఁగల్గెనుగదా!! ఆహా! పట్టుదలఁగలిగి పాటుపడిన నెట్టి ఘనకార్యమునైనఁ జక్కపెట్టుటకు సందియమా?

పిమ్మట మఱికొంతకాలమునకు నయోమార్గపద్ధతిం గనిపెట్టి మిక్కిలి ప్రఖ్యాతిఁ గాంచిన జార్జి స్టీవెన్‌సన్ (George Stephenson) అను నాయననుగూర్చికూడ నిచ్చట నించుక వ్రాయుట యసంగతముగా నెంతురని భావించను.

ఈస్టీవెన్‌సనను నాయన 1781వ సంవత్సరము జూన్ 9వ తేదిని వైలన్ నగరమునందు జననమొందెను. ఈయన తండ్రియొక్క వేతనము నారమునకుఁ బండ్రెండు షిల్లింగుల కెప్పుడును మించియుండలేదు. ఇంతబీద కుటుంబమునఁ జన్మిం చినవాఁ డగుటచేతనే స్టీవెన్‌సనునకు బాల్యమునందు విద్యాభ్యాసమునకు వలను పడక, చిన్నతనముననే మిక్కిలి స్వల్పజీతమునకు, ఒక యావిరియంత్రమువద్ద పని చేయుటకై కుదురవలసినవాఁడాయెను. ఐనను, ఈయన తనకృత్యముల నెప్పటికప్పుడు నెరవేర్చుకొనుచు, తీరికకాలమంతయు, నూతన విషయములను నేర్చుకొనుటయందే వినియోగపఱచుచుండుటచే నచిరకాలముననే యావిరియంత్ర విషయములనెల్లఁ గ్రహించి, నిపుణుఁడై క్రొత్తవిషయములం గనిపెట్టఁ బ్రారంభించెను. ఇట్లీయన 1815 వ సంవత్సరమున నొక నూతనమగు నయోమార్గ యంత్రమును నిర్మింప మొదలు పెట్టెను; గాని యీపద్ధతిని వాడుకలోనికిం దీసికొనివచ్చి జనులకుఁ బరమ ప్రయో జనకారిగాఁ జేయులోపల నీయనకుఁ బ్రజలవలనను, దొరతనమువారివలనను, కలు గుచువచ్చిన తొందరలు ఈయన ధైర్యసాహసముల నేటివరకును వేనోళులస్తోత్రములం జేయించుచున్నవి. ఈయన యెంతటి నిర్ధనుఁడైనను, ఎంతటి విద్యావిహీనుఁడయి నను, ఒక్క పట్టుదల, పరిశ్రమ, వీటినికలిగియుండుటచేతనే శత్రులనెల్లఁ జయించి తన యుద్దేశములనెల్ల నెరవేర్చి లోకమునకెల్ల నమితోపకారమును గావించి చిరకీర్తిఁ గాంచఁగలిగెను.

పిమ్మట నేటివరకును బెక్కండ్రు బుద్ధిశాలులు బయలువెడలుచుఁ గొంచెమించు మించు మనుష్యులవలనఁ జేయఁబడుచుండెడు ప్రతికార్యమును సాధనాంతరములచే ౸రియంత్రముల మూలముననే చేయించుచున్నారు.

(సశేషము.)

# రాణివాసము.

తే. గీ. వరకళావృద్ధికిని భంగకరము సుండు
సురుచిరగుణంబుల కెదురుచుక్క సుండు
సతులపాలిటి బ్రహ్మరక్షస్సు సుండు
రాణివాసంబు వలదమ్మ రమణులార!

3. సీ. పరులు చూచిన యంతఁ బరువు మర్యాదలు చెడిపోవునను చింత మిడుకునొకఁ
గేహముల్ విడిచిన ద్రోహముల్ గల్గుట నిక్కమంచు పెనుచింత గ్రుక్కునొక
తిరుగనిచ్చిన స్వేచ్ఛఁదిరుగుదురను భీతి నహరహంబును జింత నడలునొక
తనస్వేచ్ఛపోనేమొ యనుచింతసతతంబుఁ గనులఁగాల్వలువాఱ వనరు నొక

తే. గీ. ధరణిమీఁదెత లాలింపఁ దలఁపఁడొకఁడు
దలఁపుగలవారి దూషింపఁ దలఁచునొకఁడు
దొలఁగఁజేయంగఁ బరమాత్మఁ దలఁచునొకఁడు
రాణివాసంబు వలదమ్మ రమణులార!

4. సీ. రాణివాసముకంటె రమణీయమనవచ్చు వనవాసమెన్నఁగ వనితలకును
రాణివాసముకంటె రంజిల్లుననవచ్చు నజ్ఞాతవాసంబు నతివలకును
రాణివాసముకంటె రాజిల్లుననవచ్చుఁ గారానివాసంబు గరితలకును
రాణివాసముకంటె రాణించుననవచ్చుఁ బరలోకవాసంబు పడఁతులకున

తే. గీ. రాణివాసంబుమానిన రహి దనర్చు
రాణివాసంబుమానిన లాభ మబ్బు
రాణివాసంబుమానిన రక్తి హెచ్చు
రాణివాసంబువలదమ్మ రమణులార!

5. సీ. వెలలేని సిరులచేఁ దులఁదూఁగుచున్నట్టి ఘనమైన యూరోపు ఖం
గర్భదారిద్ర్యంపుఁ గడలినోలాడెడి కడగొట్టునాఫ్రికా ఖండమ
నిఖిలవిద్యలచేత నిబిడీకృతంబొచుఁ గళలూరు నమెరికా ఖండ
వివిధజాతులతోడ విపులమై విరివియై గ్రాలెడి యాసియాఖండ

తే. గీ. ఘనతనొందు నాస్ట్రేలియా ఖండమందుఁ
గొదువదీవులయందును గొండలందు
రాణివాసంబుగానంగ రాదెందు
నొక్కమనయిండియాయందుఁ దక్క, మఱియు
నచ్చపుఁ దురకదేశంబులందుఁ దక్క,
రాణివాసంబు వలదమ్మ రమణులార!

ఇట్లు
రాజమహేంద్రవరము. ?

# Science Paper Series No. 11.

## THE CRUST OF THE EARTH.

## భూ స్వ భా వ చ రి త్ర.

భూస్వభావమును గూర్చి ముచ్చటించునపుడు మనము కొన్నియంశము లూహింప యుండును. భూమి గుండ్రముగ నిమ్మపండువలె నున్నదనియు, దానిపై ము ఎల్లచోట్లను సమముగనుండక పర్వతముల మూలమున మిట్టపల్లములు తేలి ండుననియు, భూమియొక్క పైభాగములో మూడువంతులు జలావృతమై యున్న మును మనము తెలిసికొన వలసియుండును.

మనము నివసించియుండు గోళమిట్టి స్థితియందే సృజింపఁబడినదికాదు. కాల క్రమున నీస్థితికి తేఁబడినది. అనేకసహస్ర సంవత్సరములకు పూర్వ మీమండలము అధి ము గలిగినదై సూర్యుని చుట్టి తిరుగుచుండు నొక పదార్థపుంజముగ నుండెను. దార్థపుంజము సూర్యునియాకర్షణశక్తి బలిమిచేఁ దగుస్థలమున నుంచఁబడియుండు గ్నిమయమయిన యీమండలమునకు పైభాగముననున్న పదార్థము క్రమముగఁ కఠినమగు పదార్థమును నేర్పరచియుండెను. ఆయగ్నిమయమగు ద్రవపదార్థము భూమండలమునకంతర్భాగమునఁ గొంతవరకు మూయఁబడియున్నవి. అక్కాల ండలమునకు చుట్టు ప్రస్తుతమందున్న వాయుపదార్థముతోఁ గలసి యనేక యితర వాయుపదార్థము లుండియుండును. కనుకనే ప్రస్తుతమున మన ంచియుండు వాయుమార్గమున సూర్యకిరణములు మనలనుచేరినట్లక్కాల ములు భూమండలమును జేరియుండ నేరవు. వాయువుతోఁగలసియుండిన న్యములగు వాయువులన్నియు సూర్యకిరణములను కప్పివేసి భూమండల లేకుండఁ జేసియుండును. భూమండలముయొక్క ఉపరిభాగ మెట్లు నో తెలిసికొనవలెనన్న నీక్రింద వివరింపఁబడిన దృష్టాంతమును సావ వలయును. ఇట్లు కప్పియుండు వాయువులలో ముఖ్యమయినది చెప్పుదురు.

ంనున్నట్టియు చిన్నదై దట్టముగ నుండునట్టియు తట్టవంటి స్వరూప అందులో నుప్పుజలమును ఉంచవలయును. అందులోనున్న గ నావిరియై తట్టయొక్క రంధ్రములగుండ పైకిలేచును. ఏద్రవ మారవలెనన్నఁ గొంతయుష్ణ సహాయమును పొందవలెను. నీటిని

# భూ స్వభావ చరిత్ర.

గాచినంగాని యావిరికాదని మన కందరకును స్వానుభవమేకదా. కనుకనే తట్టలో
ఉష్ణజలము ఆవిరి యగునపుడు గొంత యుష్ణమును పొందవలసియుండును. ఇ
ఉష్ణజలము ఆవిరి యగునపుడు గొంత యుష్ణమును పొందవలసియుండును. ఇ
యుష్ణము మరియొక స్థలమునుండి రాని సమయమున నాయుష్ణజలమునుండి య
స్వీకరింపఁ బడుచుండును. అందువలన గొంతజల మావిరి యయిన వెంటనే మిగి
జలము ఉష్ణమును బోఁగొట్టుకొని చల్లారును. ఏనీరుగాని విస్తరించి చల్లారినచో నది
గట్టుకొనుచున్నది. ఇట్లే తట్టలోనిజలము గొంతవరకుఁ జల్లారి ఉపైఎ తట్ట క
భాగమున నేర్పడుచున్నది. ఇట్టి స్థితిలో తట్టకుచుట్టును కఠినపదార్థమును లోప
ద్రవపదార్థమును ఉండి యుండును. కాని యీప్రకారముగ నుష్ణ తట్టయె
ఉపరిభాగమున నంతటను సమముగ ఏర్పడుటలేదు. ఉపరిభాగమున నేర్పడినర
లోని కొన్ని కణములు కొన్ని కొన్నిచోట్ల లోపలకుఁ గ్రుంకుచుండును. అందు
నక్కడక్కడ సందు లేర్పడుట తటస్థించుచున్నది. ఈసందులను మూయ
త్తము వాని కిరుప్రక్కలనుండు నుష్ణ ప్రయత్నించునపుడు ఉపరిభాగమున స
మిట్టపల్లము లేర్పడుచున్నవి. ఒకానొకప్పు డట్టిసందులు మూయఁబడకయే ర
యుండును. అందుచే నారంధ్రములగుండ లోపలనున్న ద్రవపదార్థము ఆవిరి య
పైకెగయుచుండును. ఈయంశములు స్పష్టముగఁ గన్పట్టినచో భూమండల స్వ
సులభముగ తేటపడుచున్నది.

ఈతట్టవంటిచే మన భూమండలము. తట్టకుపైని ఏర్పడు కఠినపదార్థ
భాగము. అట్టి కఠినపదార్థమువలన నేర్పడు మిట్టపల్లములే భూమండలమం
పంక్తులు. అంతర్భాగమందలి ద్రవపదార్థము లావిరియయి బయలు వెడలు
యుండు సన్నని రంధ్రములే యత్నా మొదలగు భయంకరములైన గొతి
ఇదియే భూమండల స్వభావము.

భూమండల పదార్థమంతయు నగ్నిమయముగనుండిన సమయము
నధికమైన నీటియావిరి వాయువుతో కలసియుండునని ఇదివరలోనే
యుంటిమిగదా. భూభాగము చల్లారి కఠినమగు పదార్థమగుతోడనే ఐ
జల్లారును. అందువలన నాయావిరియంతయు నీరై వర్షించి భూభాగవ
ములలో గొప్పగొప్ప జలాశయములుగ నేర్పడుచుండును. ఇట్లే
నవి. సముద్రజలము భూమిపై నిలియుండుటచే వాయువునం దం
యుండ నేరదు. ఇది తగ్గుటచే వాయువు నిర్మలమై సూర్యకిరణముల
ఇట్టి సమయముననే జీవకోటికంతటికిని మూలాధారమైన సూర
యుండును.

## SUMMARY.

అగ్నిమయమగు భూమండల పదార్థము క్రమముగ పైని జల్లారి కఠినమగు భూభాగమైనది. అందువలన నిప్పటికిని నంతర్భాగమున అధికోష్ణముగల ద్రవపదార్థములును వాయుపదార్థములును ఉండియున్నవి. భూభాగము చల్లారిన వెంటనే పైనున్న నీటియావిరి నీరై సముద్రముల నేర్పరచినది. నీటి యావిరి తగ్గుటచే వాయువు లత్వముఁజెంది సూర్యకిరణములను ప్రసరింపఁ జేసినది.—

ఆవిరి మొదలగునవి చల్లారి నీరైనప్పుడే యద్భుతమైనట్టి విద్యుచ్ఛక్తి (Electricity) మయమయిన మెరుపులుగలిగి యుండును. ఉరుములునుగూడ నప్పుడే ప్రథమన సంభవించియుండును. అప్పటినుండి ఇప్పటికినిఇఁక నెన్నటికిని భూమియుసముద్రము ను ఒకటినొకటి జయించుటకై యత్నించుచుండును. ఇదివరలో భూభాగముగానున్నదియిప్పుడు జలముక్రిందను, ఇదివరలో జలము క్రిందనున్నది ఇప్పుడు భూభాగముగను ఉండుట సంభవించుచున్నది.

ఇందులకు నిదర్శనముగ ఆల్ప్స్ (Alps) పర్వతములను దీసికొనియెదము. ౦ నున్నతమగు పర్వత శిఖరములను వ్రక్కలుచేసి క్రిందుగ పారఁదోలియౌన్నత్య రూపుమాపుచున్న మహాశక్తి నీరుగాక మరియేదైనను కద్దా? లేదు. ఇంతియగాక ల మధ్య నెలకొనియుండు నీరు అతి శీతమున గడ్డకట్టును. శీతకాలమున ంష్ణదేశములలో నిట్లు సంభవించుచుండును. నీరు గడ్డకట్టినపుడు విరివి ్టసించును. ఇందువలన పర్వతముల నున్న నీరు గడ్డకట్టి విరివి చెందవలసి కాని పర్వతములకు మధ్య నట్లు విరివిఁజెందుటకు స్థలముగానక నీరు ఆవరించియున్న పర్వతమును ముక్కలుచేసి వానిని క్రిందికిపారఁదోలును. జరుగునపుడు పర్వతములు రూపున మార్పుచెందుననుటకు సందియమేల? ప్రాంతములఁ గూడ తటస్థించును. ఇందులకు వ్యతిరేకముగ సరస్సులు ఎండి కొన్నికొన్నిచోట్ల నెత్తై పచ్చిక స్థలములుగ నేర్పడుచున్నవి. ్లలముల సముద్రభాగము భూభాగమగుట తటస్థించుచుండును. ఇందుల , సహారా (Shahara) యను గొప్పయెడారి కొద్దికాలము క్రిందటనే ంగున నుండెనని శాస్త్రిజ్ఞులు వక్కాణింతురు.

ప్రత్యంతరాపేక్షచే దానినిప్పటికినిలిపియుంచి ముందుగా మాదనగారి మల్లన మైన రాజశేఖరచరిత్రమును ప్రకటింపఁబూనినారము. ఇదియు మాకొక్క ప్రతియే చినది. దొరకినప్రతియు శుద్ధమయినదికాదు; అక్కడక్కడఁ గొన్ని పదములును పములునుపోయియున్నవి; ఇందలియవతారిక బొత్తిగాచెడియున్నది. మేమెంత షిచేసినను దీనిప్రత్యంతరమున్నజాడయైన నెక్కడను గానరాలేదు. అందుచేత కను నుపేక్షచేసినచో నీయున్నప్రతికూడ నశించునేమోయన్నభీతిచేత నీయుత్తమ కావ్యమును విడువనిష్టములేనివారమయి, సాధ్యమయినంతవఱకుఁ గవిహృదయాను ారముగా లేఖకప్రమాదజనితస్ఖాలిత్యములను సంస్కరించి, పోయినభాగములను వల ుతముచేసి పూరించుచు నీరాజశేఖరచరిత్రము నిందుఁబ్రసిద్ధపఱుపఁబూనినారము. ప్రబంధముగాని, దశకుమారచరిత్రము, హరవిలాసము, కాకుత్థ్సవిజయము, సుద శాపరిణయముగాని యెవ్వరియొద్దనైన నున్నపక్షమున దయచేసి వారాపుస్తకమును ూకుఁబంపుదురని వినయపూర్వకముగాఁ బ్రార్థించుచున్నాము. ఈపుస్తకములలో దేనినైనను బంపువారికిఁ బుస్తకము పూర్ణముగా ముద్రింపఁబడినతరువాత నైదుప్రతు ంను బంపెదము.

## SECLUSION.

## రాణివాసము.

ంగితజ్ఞానంబు భంగంబునొందింప సామ్యంబులేని సత్సాధనంబు
జ్ఞానతిమిరంబు నావహింపఁగఁజేయ నసమానమగు సాధనాంతరంబు
ఃగృహోచితకృత్య నిర్మూలనముసేయ ధర సాటిలేని సాధనవరంబు
వాససౌఖ్యంబుఁ జయ్యనఁ దొలఁగింప సహకారమగు లసత్సాధనంబు
గీ. పుణ్యబాహ్య ప్రసంగ ప్రబోధకంబు
మహితసద్గుణ సందోహమారణంబు
భూరివిత్తాధికాఘు ప్రపూజితంబు
రాణివాసంబు వలదమ్మ రమణులార!
చజ్ఞాన వల్లీమతల్లికి డంబుమీఱిన లవిత్రంబు సుండు
స్థైర్య జలరాశి నింకింప రంగారు బడబానలంబు సుండు
ాన ాముజంబును నొంప గమకించు కొదమసింగంబు సుండు
ాబంతికిఁ దలఁపంగ నగ్నిహోత్రంబు సుండు